మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# వజ్రోత్సవ కవి సమ్మేళనంలో జిల్లా కవులు

**మహబూబ్‌నగర్, ఆగస్టు 16 ప్రభాతవార్త :** తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ సాహిత్య అకాడమి ఆధ్వర్యంలో స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లోని రవింద్రభారతిలో నిర్వహించిన కవి సమ్మేళనంలో జిల్లాకు చెందిన కవులు కె. లక్ష్మణ్‌గౌడ్, డా. భీంపల్లి శ్రీకాంత్, వనపట్ల సుబ్బయ్య, పుట్టి గిరిధర్, బోల యాదయ్యలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో స్వాతంత్ర వజ్రోత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది పోరాటం చేశారు, అదేవిధంగా ప్రత్యేక తెలంగాణ కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేశామన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత ఒక్కో అడుగు వేసుకుంటూ అభివృద్ధి దిశగా పయనిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ సాహిత్య అకాడమి ఛైర్మన్ జూలూరి గౌరీశంకర్ సభాధ్యక్షత వహించారు. అనంతరం జిల్లా కవులను నగదు, శాలువాలతో సన్మానించారు.



16ఎంబిఎన్ఆర్ 3: జిల్లా కవులను సన్మానిస్తున్న దృశ్యం

## సామూహిక జాతీయ గీతాలాపనలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 16 ప్రభాతవార్త :** దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన వారిని, వారి కృషిని, కారణాలను నేటి యువత క్షుణ్ణంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి జాతీయ గీతాన్ని



ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాలో స్వతంత్ర భారత వజ్రోత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు మనస్ఫూర్తిగా పాల్గొంటున్నందు వల్లనే విజయవంతం అవుతున్నాయని అన్నారు. ప్రతి విద్యార్థి దేశానికి స్వాతంత్రం ఎలా వచ్చిందో తెలుసుకోవాలని, ఇందుకు ఎవరెవరు కృషి చేశారు? స్వతంత్రం వచ్చిన తర్వాత స్వతంత్ర ఫలాలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. స్వాతంత్రం సాధించిన విజయాలతో పాటు, స్వాతంత్రాన్ని ఎలా కాపాడుకోవాలో కూడా తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామరావు, అడిషనల్ ఎస్పీ రాములు, మున్సిపల్ ఛైర్మన్ కెసి నరసింహులు, ముడా ఛైర్మన్ గంజి వెంకన్న, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రాజేశ్వర్‌గౌడ్, జిల్లా రైతుబంధు కో ఆర్డినేటర్ గోపాల్ యాదవ్, ఆసుపత్రి అభివృద్ధి సలహా కమిటి సభ్యులు సత్యంయాదవ్, పబ్లిక్‌ప్రాసిక్యూటర్ జనార్దన్, మున్సిపల్‌కమిషనర్ ప్రదీప్‌కుమార్, ఆర్డీఓ అనిల్‌కుమార్, ప్రత్యేక కలెక్టర్ పద్మశ్రీ, డీఎస్పీ మహేష్, మున్సిపల్ ఇంజనీర్ సుబ్రమణ్యం, స్వతంత్ర సమర యోధుడు వకీల్ భీమయ్య, పలువురు జిల్లా అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## భూసేకరణ పనులు తక్షణమే పూర్తి చేయాలి...

**జిల్లా ఇంఛార్జి కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 16 ప్రభాతవార్త :** వివిధ ప్రాజెక్టుల కింద చేపట్టిన భూసేకరణ పనులు పెండింగ్‌లో ఉన్నట్లయితే తక్షణమే పూర్తి చేయాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఆయా ప్రాజెక్టుల కింద చేపట్టిన భూసేకరణపై ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించా రు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, జాతీయ రహదారులు, పేరూర్ రైల్వే స్టేషన్, కోయిల్‌సాగర్ ఎత్తిపోతల పథకాల కింద చేపట్టిన భూసేకరణ పనులపై సమీక్షిస్తూ ఇంకా ఎక్కడైనా పనులు పెండింగ్‌లో ఉన్నట్లయితే ఇంజనీరింగ్ అధికారులతో పాటు, ప్రత్యేక కలెక్టర్, ఆర్డీఓలు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పూర్తి చేయాలని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, ప్రత్యేక కలెక్టర్ పద్మశ్రీ, ఆర్డీఓ అనిల్‌కుమార్, ఆయా ప్రాజెక్టుల ఇంజనీరింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు హాజరయ్యారు.



## జాతీయ గీతాలాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్

**గద్వాల, ఆగస్టు 16 ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. సరిగ్గా ఉదయం 11.30 గం.లకు జిల్లా వ్యాప్తంగా జనగణమన గీతాన్ని ఆలపించారు. గద్వాల పట్టణంలో మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ గీతాలాపన కార్యక్రమంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీహర్ష, గద్వాల మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, జిల్లా అదనపు ఎస్పీ రాములునాయక్, వివిధ పాఠశాల విద్యార్థులు, కళాశాల విద్యార్థులు, గద్వాల ప్రజలు కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులను కలిసి ఫొటోలు దిగారు. అదేవిధంగా వివిధ పాఠశాలల్లోని చిన్నారులు వేషధారణలతో చేసిన ప్రదర్శనలు ఇచ్చిన చిన్నారులతో ఎమ్మెల్యే, ఛైర్మన్‌లతో కలిసి ఫొటోలు దిగారు. కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఛైర్మన్ గట్టు తిమ్మప్ప, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, గద్వాల డీఎస్పీ రంగస్వామి, సీఐ చంద్రశేఖర్, వైస్ ఛైర్మన్ బాబర్, కౌన్సిలర్లు, తెరాస పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## క్రీడల వల్ల మానసిక ఎదుగుదల వస్తుంది: జిల్లా ఇంఛార్జి కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 16 ప్రభాతవార్త :** క్రీడల వల్ల శారీరక ధారుడ్యంతో పాటు, మానసిక ఎదుగుదల సాధ్యమవుతుందని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న ఫ్రీడం కప్ పోటీలలో భాగంగా మంగళవారం జిల్లా స్పోర్ట్స్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలను ఆయన ప్రారంభించారు. కబడ్డి, ఖోఖో, వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లాలో గ్రామ, మండల స్థాయిలలో గడిచిన రెండు రోజులుగా కబడ్డి, ఖోఖో, వాలీబాల్, లాంగ్‌జంప్, షాట్‌పుట్ వంటి పోటీలను నిర్వహించడం జరిగిందని, ఈ పోటీలలో గెలుపొందిన వారికి ఈనెల 18న రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ చేతుల మీదుగా జ్ఞాపికలు ప్రధానం చేయడం జరుగుతుందని ఇంఛార్జి కలెక్టర్ వెల్లడించారు. జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల శాఖ అధికారి శ్రీనివాసులు, డిపిఆర్ఓ యు. వెంకటేశ్వర్లు, డివైఎస్ఓ కార్యాలయ మేనేజర్ విజయకుమార్‌లు ఇంఛార్జి కలెక్టర్ వెంట ఉన్నారు.

# భారత వజ్రోత్సవాలు ఒక అద్భుతం..

- ప్రతి రోజు విభిన్న కార్యక్రమాలతో స్వాతంత్ర్య ప్రత్యేకతను చాటుకుంటున్నాం..
- స్వాతంత్ర్య కోసం ప్రాణాలు అర్పించిన వారిని స్మరించుకుంటున్నాం..
- వనపర్తిలో 3వేల అడుగుల జాతీయ పతాకం ప్రదర్శన ఒక ప్రత్యేకత..
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



గీతాలాపనలో పాల్గొన్న మంత్రి



పతాక ఆవిష్కరణ లో పాల్గొన్న మంత్రి, కలెక్టర్



జాతీయ గీతాలాపన ర్యాలీలో పాల్గొన్న మంత్రి

వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 16 ప్రభాతవార్త: స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన జాతీయ గీతాలాపన కార్యక్రమం విజయవంతం చేసిన సందర్భంగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వజ్రోత్సవాలలో భాగంగా ఈనెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు ప్రతి రోజూ విభిన్న కార్యక్రమాలతో స్వాతంత్ర్య ప్రత్యేకతను చాటుతూ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆయన సూచించారు. వనపర్తి పట్టణంలో 3వేల అడుగుల(3కి.మీ) జాతీయ పతాకం ప్రదర్శన ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని, అంబేద్కర్ చౌరస్తానుండి కలెక్టరేట్ వరకు 3కిలో మీటర్ల మేర వేలాది మంది విద్యార్థులచే జాతీయ జెండాతో గీతాలాపన చేయడం జరిగిందని ఆయన వివరించారు. కార్యక్రమానికి సహకరించిన జిల్లా కలెక్టర్ కు, జిల్లా అధికారులకు, విద్యాశాఖ అధికారులకు, పోలీసు, వైద్యఆరోగ్య తదితర ప్రభుత్వ శాఖలకు, పాఠశాల యాజమాన్యాలకు, సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. వనపర్తి జిల్లా కేంద్రంలో సామూహిక గీతాలాపన, తెలంగాణలోనే జాతీయ జెండా(3 కి.మీ)ప్రదర్శన మొదటిదిదని, ఇందులో సుమారు 15 వేల మంది విద్యార్థులు, అధికారులు, యువత, ప్రజలు పాల్గొని అందరి సమన్వయంతో కార్యక్రమాన్ని విజవంతం చేసినట్లు ఆయన సూచించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్, రెవెన్యూ డి.వేణుగోపాల్, ఏఎస్పీ షాకీర్ హుస్సేన్, మున్సిపల్ ఛైర్మెన్ గట్టు యాదవ్, జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ లక్ష్మయ్య, డీఎస్పీ ఆనంద్ రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గడీల పాలన అంతమొందించేందుకే బీజేపీ పార్టీలో చేరికలు..

**మాజీ మంత్రి హుజూరాబాద్ శాసన సభ్యులు ఈటల రాజేందర్.**

**ఈటల సమక్షంలో బీజేపీ లో చేరిన వనపర్తి తెలుగు మత్స్యకార సంఘం పట్టణ అధ్యక్షుడు నందిమళ్ల రవి..**

**వనపర్తి టౌన్, ఆగస్టు 16 ప్రభాతవార్త:** హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ నివాసం శామీర్‌పేటలో మంగళవారం వనపర్తికి చెందిన ముదిరాజ్ యువజన సంఘం అధ్యక్షుడు నందిమళ్ల రవి వడ్డెర సంఘం యువజన అధ్యక్షుడు రాంబాబు ఆధ్వర్యంలో 200 మంది మహిళలు, యువకులు పెద్దఎత్తున మాజీ మంత్రి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీ లో చేరారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు ఈటల మాట్లాడుతూ వనపర్తి నుండి 200 కి.మీ దాటి మా నివాసానికి వచ్చి బీజేపీ పార్టీ లో చేరినందుకు వనపర్తి బీజేపీ నాయకులకు పార్టీలో చేరిన మహిళలకు, యువకులకు ఆయన శుభాభివందనాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీ ని అంతమొందించడానికి గడీల పాలన దించడానికి యువకులు మహిళలు పెద్దఎత్తున పార్టీలో చేరుతున్నందుకు సంతోషకంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ఉద్యమకారులను బయటకు పంపించి తెలంగాణ ద్రోహులను పార్టీలో చేర్చుకొని పాలనను కొనసాగిస్తున్నారని అందుకే తెలంగాణ ప్రజలు తిరగబడే రోజులు దగ్గర పడ్డాయని స్వచ్ఛందంగా తెలంగాణ నలుమూలల నుండి యువత, మహిళలు పెద్దఎత్తున బీజేపీ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. వనపర్తి లో కూడా దౌర్జన్య పాలన భూఅక్రమనలు అక్రమ ఇసుక దందాలతో పాలన మొత్తం మాఫియా గా మారిందని వేల కోట్లు అక్రమంగా సంపాదించి మళ్లీ గెలవాలని చూస్తున్నరని ఇలాంటి అక్రమదారులను, అవినీతి పరులను రాబోయే ఎన్నికల్లో ఓడించాలని అందుకు యువత ముందుకు రావాలని ఈటల రాజేందర్ కోరారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా బీజేపీ అధ్యక్షుడు ఎద్దుల రాజవర్ధన్ రెడ్డి, రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, బి.కృష్ణ, బీజేపీ రాష్ట్ర నాయకులు అశ్వతామరెడ్డి, మహిళా మోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు గీతామూర్తి, మహిళా మోర్చ జిల్లా ఇన్చార్జ్ యమున పాటక్, సీనియర్ నాయకులు జింకల కృష్ణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి డి.నారాయణ, మాధవరెడ్డి, జిల్లా కార్యదర్శి పరుశురాం, జిల్లా అధికార ప్రతినిధి బచ్చు రాము, సంతోష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి సూగూరు రాము, రాయన్న, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ గౌడ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



వనపర్తి జిల్లా బీజేపీ నాయకులతో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

## నిడుగుర్తి గ్రామంలో వైఎస్ షర్మిల పాదయాత్ర..

**ఊట్కూర్, ఆగస్టు 16 ప్రభాతవార్త :** ఊట్కూర్ మండల కేంద్రంలోని నిడుగుర్తి గ్రామంలో మంగళవారం వైఎస్ షర్మిల పాదయాత్ర 124వ రోజు కొనసాగింది. ఉదయం 10 గం.లకు సింగారం క్రాస్ రోడ్డు నైట్ క్యాంపు వద్ద నుంచి పాదయాత్రను ప్రారంభించిన షర్మిల జాజాపూర్, అప్పక్‌పల్లి గ్రామాల మీదుగా తన యాత్రను కొనసాగించారు. 124 రోజు 16 కి.మీ. పాదయాత్ర చేసి మక్తల్ నియోజకవర్గం ఊట్కూర్ మండలం నిడుగుర్తి గ్రామంలో నిరుద్యోగ దీక్షను ప్రారంభించారు. తెలంగాణలో వెంటనే పిఆర్‌సి కమిషన్ నివేదిక ప్రకారం లక్ష91 వేల ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని, నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం నిరుద్యోగ భృతి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ హయాంలో మూడు సార్లు ఉద్యోగ నోటిఫికేషన్లు వేశారని ఒకేసారి 50 వేల టీచర్ ఉద్యోగాలకు జంబో డీఎస్సీ నోటిఫికేషన్ వేసిన రికార్డు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్సార్‌కు ఉందన్నారు. ఇప్పుడు కెసిఆర్ ఎనిమిదేళ్ల అధికారంలో ఉండి ప్రతి వర్గాన్ని మోసం చేస్తున్నారన్నారు. వందల మంది నిరుద్యోగులు ఉద్యోగాలు వస్తాయని ఎదురు చూసి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఇప్పుడు నోటిఫికేషన్లు వేసి భయంకరంగా కాంపిటిషన్ ఉండేలా చేశారన్నారు. నిరుద్యోగుల ఆత్మహత్యలు కెసిఆర్ చేస్తున్న హత్యలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే మన ఉద్యోగాలు మనకే అన్నారని మరి స్వరాష్ట్రంలో నోటిఫికేషన్లు ఎక్కడికి పోయాయని ఆమె ప్రశ్నించారు.




దీక్ష ప్రారంభించిన షర్మిల

## సీఎం సహాయ నిధి పేదల పాలిట వరం...

**-ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి**

**కల్వకుర్తి, ఆగస్టు16, ప్రభాతవార్త:** పేద ప్రజలు అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం అధునాతన మైన వసతులతో కూడిన కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజల పాలిటవరమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కడ్తాల్ మండలం ఏక్వాయిపల్లికి చెందిన బి.లలితకు మంజూరైన రూ.44వేలు, చారకొండ మండలం జూపల్లి గ్రామానికి చెందిన జుబేదాకు మంజూరైన రూ.11 వేలు, ఖైరున్నిసాబేగంకు మంజూరైన రూ.32వేలు, ఎ.లింగమ్మకు మంజూరైన రూ.30వేలు, సీహెచ్.సైదమ్మకు మంజూరైన రూ.19వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరప్రదాయినిగా నిలుస్తోందన్నారు. ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందారని, నిరుపేదలు ఎంతో ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ప్రాణాలతో జీవిస్తున్నారని ఆయన తెలిపారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన వజ్రోత్సవాల్లో భాగంగా సీఎం కేసీఆర్ జీపీఓ గ్రాండ్ పోస్టు సర్కిల్ కార్యాలయంలో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి, మంత్రిఎర్రబెల్లిదయాకర్‌రావు, పలువురు మంత్రులతో కలిసి పాల్గొన్నారు.



గీతాలపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ

## న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలి : అనంతరెడ్డి

- న్యాయవాది హత్యకు నిరసనగా న్యాయవాదుల ధర్నా
- నిరసనలోనే జాతీయగీతం ఆలపించిన న్యాయవాదులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 16 ప్రభాతవార్త :** న్యాయవాది విజయరెడ్డి హత్యకు నిరసనగా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిరసన, ధర్నా నిర్వహించారు. జిల్లా కోర్టు బయట ధర్నా చేశారు. న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు అనంతరెడ్డి మాట్లాడారు. మొన్న వామనరావు దంపతులు, మల్లారెడ్డి, ఇప్పుడు విజయరెడ్డి హత్య ఇలా న్యాయవాదులను హత్య చేయడం బాధాకరమని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులను హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి, శిక్ష పడేలా చూడాలని చెప్పారు. ఇటువంటి సంఘటనలపై న్యాయవాదుల నిరంతర పోరాటం ఉంటుందని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదిని హత్య చేసిన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సీనియర్ న్యాయవది ఎన్‌పి వెంకటేష్ మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకువచ్చి అమలు చేయాలని అన్నారు. న్యాయవాదులను టార్గెట్ చేసి చంపడం బాధాకరమని అన్నారు. 11.30 గం.లకు ప్రభుత్వం ఇచ్చిన పిలుపుకు బాధ్యతగా జాతీయగీతం ఆలపించారు. కార్యక్రమంలో న్యాయవాదులు, న్యాయవాదుల సంఘం మాజీ అధ్యక్షుడు చంద్రమౌళి, న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్. లక్ష్మారెడ్డి, కార్యదర్శి కృష్ణ, ఈసి మెంబర్ మన్నెం, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. కార్యక్రమానికి సీనియర్ సిటిజన్ సంఘం ప్రధాన కార్యదర్శి నాగభూషణం వచ్చి మద్దతు తెలిపారు.



## సామూహిక జాతీయ గీతాలాపన... దేశ సమైక్యతకు నాంది

**జడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి**

**చిన్నచింతకుంట, ఆగస్టు 16 ప్రభాతవార్త :** 75వ స్వాతంత్ర వజ్రోత్సవాలలో భాగంగా ఎక్కడికక్కడ సామూహిక జాతీయ గీతాలాపన చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేంకు మంగళవారం బస్టాండ్ కూడలిలో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమానికి జడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి పాల్గొని జాతీయ గీతాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా జడ్పీ ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ సామూహిక జాతీయ గీతాలాపన దేశ సమైక్యతకు నాందిగా నిలుస్తుందని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరిలో జాతీయభావం వెల్లివిరిసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 75వ స్వాతంత్ర వజ్రోత్సవాలు నిర్వహిస్తున్నారని ఈ ఉత్సవాలలో పాల్గొని స్వాతంత్ర పోరాటంలో అసువులు బాసిన మహనీయులను స్మరించుకోవాలన్నారు. నేటి యువత మహనీయుల జీవిత చరిత్రను తెలుసుకుని వారి స్ఫూర్తితో గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని ఆమె సూచించారు. బండర్‌పల్లిలోని అంతర్‌రాష్ట్ర రహదారిపై సామూహిక జాతీయ గీతాలాపన చేశారు. జడ్పీటిసి పట్టెం రాజేశ్వరి రాము తన స్వగృహంలో జాతీయ గీతాలాపన చేశారు. కార్యక్రమంలో ఎంపిపి హర్షవర్ధన్‌రెడ్డి, తహసిల్దార్ సువర్ణరాజు, ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి, సర్పంచ్ మోహన్‌గౌడ్, ఎంపిఓ అనిల్, జడ్పీ ఉన్నత పాఠశాల జిహెచ్‌ఎం రామలింగం, ఉపసర్పంచ్ లక్ష్మణ్, మండల కో ఆప్షన్ మహమూద్, పలు రాజకీయ పార్టీల నాయకులు నంబిరాజు, దశరథ్, కురువ రమేష్, పొర్ల వెంకటేష్, యాకోబ్, ఎస్. వెంకటేష్, శేఖర్, ప్రతాప్‌తో పాటు ఆయా శాఖల అధికారులు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.



# జాతీయ గీతమా? ప్రతిజ్ఞా పాఠమా?

- ఎమ్మెల్యే ఆదేశించారు ...జిల్లా ఉన్నతాధికారులు పాటించారు
- స్వాతంత్ర్య వజ్రోత్సవాల వేళ ఎమ్మెల్యే గణ తంత్ర శుభాకాంక్షలు



నాగర్‌కర్నూల్ కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రతిజ్ఞా పద్ధతిలో ఎమ్మెల్యే జిల్లా అధికారులు



జాతీయ గీతాలాపన వేళ ఎమ్మెల్యే, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు



జాతీయ గీతాలాపన వేళ పోలీస్ స్టేషన్ సమీపంలో సెల్యూట్‌చేస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు16 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు. ఐతే వేదిక పైనుండి ఎమ్మెల్యే ఇచ్చిన సూచనలు కలెక్టర్ ఎస్పీతోపాటు ఇతర ఉన్నతాదికారులు ప్రజా ప్రతినిధులు ,కొందరు ఉద్యోగులు విద్యార్థులు అమలు చేయగా మరికొందరు జాతీయ గీతాలాపన వేళ ఇది సరైన విధానం కాదన్న అనుమానాలతో గందర గోళ పరిస్థితి నెలకొనేలా చేసింది. జాతీయగీతాలాపన వేళ భారత పౌరుడు ఉండాల్సిన విధానంపై పలువురు చర్చించుకునేలా చేసింది. ఇదిలా ఉండగా స్వాతంత్ర భారత వజ్రోత్సవాలు జరుపుకుంటు ఒకరోజు ముందే స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్న వేళ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన షెడ్యూల్ మేరకు వేలాది మంది చిన్నా పెద్ద తేడా లేకుండా అన్ని వర్గాల పౌరులు రోడ్డుపై జాతీయ గీతాలాపన శుభ సమయం కోసం ఎదురుచూస్తున వేళ కలెక్టర్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన వేదికపైనుండి నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రిజనార్ధన్ రెడ్డి ప్రజలకు గణ తంత్ర దినోత్సవ శుభాకాంక్షలు చెప్పడం హాస్యాస్పదంగా మారింది. చేతులు ముందుకు చాచి జాతీయగీతం పాడినా ఎక్కడైనా ఆ గీతం ప్లే అవుతున్నప్పుడు పౌరులు ఉండాల్సిన స్థితిపై ఎమ్మెల్యే సూచనలు అగమ్య పరిచాయన్న భావన సర్వత్రా వ్యక్తమవుతున్నది. సాధారణంగా జాతీయ గీతం ఆలపించినప్పుడు యూనిఫాంలో ఉండే వారు సావ్‌దాన్ స్థితిలో ఉండాలి. సాధారణ పౌరులు గౌరవ సూచకంగా మౌనంగా అటెన్షన్‌గా నిలబడాల్సి ఉంటుందని, ఐతే జాతీయ పతాకం ఎగరవేసినవేళ మాత్రం ఖచ్చితంగా గౌరవ వందనం చేయాల్సి ఉంటుంది అన్నది ఇప్పటి వరకు అందరికీ తెల్సిన విషయం. 5జనవరి2015లో భారత ప్రభుత్వం ఇదే విషయాన్ని స్పష్టం చేసినట్లు కూడా పలువురు పేర్కొంటున్నారు. ఇక ప్రస్తుత విషయానికి వస్తే నాగర్‌కర్నూల్ కలెక్టర్ కార్యాలయం ముందురోడ్డు ప్రక్కన ఏర్పాటు చేసిన వేదికపై కలెక్టర్ ఉదయ్‌కుమార్ ,ఎస్పీ కె.మనోహర్ లతో పాటు ఇరువురు అదనపుకలెక్టర్‌లు ఉన్నారు. వేదిక క్రింద పక్కన పలువురు ప్రజాప్రతినిధులు సాదారణ పౌరులు విద్యార్థులున్నారు. ఈ క్రమంలో వేదికపైనుండి ఓ అధికారి సూచనలు ఇస్తూ రోడ్డుకు ఇరువైపులా ఉన్నవిద్యార్థులు ఒకరికి మరొకరికి మధ్య చేతి దూరంలో ఉండేలా నిలుచోవాలంటూ సూచనలు ఇచ్చారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే మర్రిజనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ గీతం ఆలపించే వేళ అందరూ చేతులు ముందుకు చాచి జనగణమనపాడాలంటూ ఆదేశించడంతో అందరిలో గందరగోళం ప్రారంభమైంది. కాగా నిర్ణీత వేళ జాతీయగీతం ప్రారంబంకాగానే ఎమ్మెల్యేతోపాటు కలెక్టర్ ఎస్పీ ఇతర అధికారులు ప్రజా ప్రతినిధులు వేదిక సమీపంలో ఉన్న వారు ఎక్కువ శాతం చేతులుముందుకుచాపి ప్రతిజ్ఞ చేస్తున్నట్లు నిలబడిపోయారు. ఇక రోడ్డు వెంబడి పలు కూడళ్లలో నిలుచున్న వారు యూనిఫాంలో ఉన్న పోలీస్ ఇతర శాఖల అధికారులు సావ్‌ధాన్ స్థితిలో మాత్రమే ఉండి గీతాలాపనచేశారు. మొత్తం మీద ఎమ్మెల్యేచెప్పడం జిల్లాఉన్నతాధికారులు పాటించడం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. వజ్రోత్సవాల వేళ జాతీయగీతాలాపన సమయంలో ప్రతిజ్ఞా ముద్రా? సావధాన్ ముద్రా? ఇంతకాలం అనుసరిస్తున్నది కరెక్టా ఎమ్మెల్యే చెప్పిందే సరైనదా అన్న సందేహాలు పలువురువ్యక్తంచేస్తున్నారు.

**ఎమ్మెల్యే గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు**

75వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా భారత ప్రభుత్వం స్వతంత్ర భారత స్వర్ణోత్సవాలు పక్షం రోజుల పాటు నిర్వహిస్తున్నారు. రోజుకో వినూత్న కార్యక్రమంతో స్వాతంత్రానికి పూర్వం నేటి పరిస్థితులను ఒకసారినెమరు వేసుకునేలా చేస్తున్నది. మారుమూల పల్లెల్లో సైతం ఇంటిటా జండాలతో వజ్రోత్సవ వేడుకలు కళ్లకుకట్టినట్లు చూపిస్తున్నాయి. ఐతే నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యేమాత్రం వేదికపైనుండి ఉపన్యసిస్తూ నియోజక వర్గప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు చెప్పడంతో పలువురు ముక్కున వేలువేసుకుంటున్నారు.

## మెదడువాపు వ్యాధి వచ్చిన అమ్మాయిని కర్నూలు తరలింపు

**వీపనగండ్ల,ఆగస్టు 17 ప్రభాతవార్త:** వెలుగొండ గ్రామంలో శిరిష తండ్రి శివ 11 సంవత్సరల అమ్మాయికి మెదడు వ్యాపు వ్యాధి(జపనీస్ ఎన్సె ఫలైటిస్) అను వ్యాధి వచ్చినందువల్ల ఆ అమ్మాయికి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో జిల్లా మలేరియా, వైద్య బృందం బుధవారం వెలుగొండ గ్రామాన్ని సందర్శించి ఆ ఇంటిలో మరియు ఇంటి చుట్టుపక్కల 100 ఇళ్లను పరిశీలించి సర్వే చేసి అన్ని ఇళ్లలో పైరెత్రం స్ప్రే చేయించడం జరిగింది. అనుమానిత జ్వరాలు ఉన్నవారికి రక్త పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచు, పంచాయితీ కార్యదర్శి కి నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో ద్రావణం స్ప్రే చేయాలని, ఎక్కడా దోమలు పెరగకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని, మూడు రోజులు దాకా రాత్రి వేళల్లో దోమల నివారణకు ఫాగింగ్ చేయించాలని, ఎక్కడ నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేసి లార్వా నియంత్రించాలని ప్రతి రోజు గ్రామంలో అనుమానిత జ్వరాలు ఉన్నవారిని వీపనగండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని సూచించారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉంటూ జ్వరం వచ్చిన వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి చికిత్స చేయించుకోవాలని వైద్యాధికారి డా.వంశీకృష్ణ తెలిపారు.


వెలుగొండ గ్రామాన్ని సందర్శించిన వైద్య బృందం

## భారతీయ మజ్దూర్ సంఘ్ నాయకులను సన్మానించిన దేవరకద్ర బాలన్న

**అడ్డాకుల, ఆగస్టు 17, ప్రభాతవార్త:** భారతీయ మజ్దూర్ సంఘ్ నాయకులైన వనపర్తి జిల్లా కన్వీనర్ గడ్డం వినోద్, పాలమూరు జిల్లా కన్వీనర్ శంకర్ యాదవ్‌లను బిజెపి రాష్ట్ర నాయకులు దేవరకద్ర బాలన్న బుదవారం అడ్డాకుల మండల కేంద్రంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాలన్న మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్మికునికి భారతీయ మజ్దూర్ సంఘ్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్మికులు సంఘటితం కావలసిన తరుణం వచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


బిఎంఎస్ నాయకులను సన్మానిస్తున్న దేవరకద్ర బాలన్న

## మండల స్థాయి క్రీడలను ప్రారంభించిన ఎంపిడిఓ, సర్పంచ్

**మక్తల్,ఆగస్టు 17 ప్రభాతవార్త :** స్వతంత్ర భారత వజ్రోత్సవాలను స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు యువతీ యువకులకు మక్తల్ మండలంలోని ముష్టిపల్లి క్రీడా ప్రాంగణంలో బుధవారం కబడ్డి, వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్ పోటీలను మక్తల్ ఎంపిడిఓ శ్రీధర్, స్థానిక సర్పంచ్ బి. విజయలక్ష్మి క్రీడాకారులను పరిచయం చేసుకుని మండలస్థాయి క్రీడలను ప్రారంభించారు. ఎంపిడిఓ శ్రీధర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని యువతీ, యువకులైన క్రీడా ఆణిముత్యాలను వెలికితీసి, ఈనెల 18న నారాయణపేట జిల్లా స్థాయి క్రీడలలో పాల్గొనుటకు, మండల స్థాయిలో క్రీడా నైపుణ్యతను ప్రదర్శించిన క్రీడాకారులను ఎంపికచేసి జిల్లాస్థాయి క్రీడలకు పంపడం జరుగుతుందని వారు తెలిపారు. మండలంలోని 20 గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు. మక్తల్ ఎంపిఓ ఎం. పావని, ఉమ్మడి జిల్లాల షూటింగ్ బాల్ అధ్యక్షుడు విశ్రాంత పీఈటీ బి. గోపాలం, స్థానిక టిఆర్ఎస్ నాయకుడు బి. శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, పీఈటీలు అమ్రేష్, రమేష్‌కుమార్, దామోదర్, మక్తల్ మండల సర్పంచ్‌ల అధ్యక్షుడు ప్రతాపరెడ్డి, గాల్‌రెడ్డి, లోకేష్, సుదర్శన్‌రెడ్డి, కూర ఆనంద్, ఉపసర్పంచ్ వెంకటన్న, 200ల మంది యువతీ యువకులు పాల్గొన్నారు.


క్రీడలను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

## వివాహానికి ఆర్థిక సాయం అందించిన అభిమన్యురెడ్డి

**రాజాపూర్, ఆగస్టు 17 ప్రభాతవార్త :** రాజాపూర్ మండలంలోని కల్లెపల్లి గ్రామానికి చెందిన కావలి వెంకటయ్య కూతురు పల్లవి వివాహానికి టిఆర్ఎస్ పార్టీ యువతనే చించోడ్ అభిమన్యురెడ్డి రూ. 10 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మేకల శ్రీశైలం యాదవ్, రఘునందన్, రాంగోపాల్, ప్రతాప్‌సింగ్, మోహన్, కృష్ణ, మల్లేష్, శ్రీను, మంజ్యానాయక్, చందర్, అశోక్, శ్రీకాంత్, టిల్లు, గ్రామస్తులు, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


వివాహానికి ఆర్థిక సహాయం అందిస్తున్న దృశ్యం

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి - ఎంఈఓ చంద్రుడు

**లింగాల,ఆగస్టు 17 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావడం ఆదర్శనీయమని మండల విద్యాశాఖ అధికారి చంద్రుడు అన్నారు. బుధవారం మండల పరిదిలోని బాకారం పాఠశాలలో విద్యార్థులకు దాత వితరణ చేసిన పదివేల రూపాయల విలువగల స్కూల్ బ్యాగులు, లాంగ్ నోట్‌బుక్స్, పలకలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లాపూర్ ఎంఈఓగా విధులు నిర్వహి స్తున్న బాకారం గ్రామానికి చెందిన చంద్రశేఖర్‌రెడ్డితన జన్మదినం సందర్భంగా నిరుపేద విద్యార్థులకు సహకారం అందించి చేయూతనివ్వడం స్ఫూర్తిదాయకమని అన్నారు. పుట్టిన గడ్డపై మమకారంతో గత కొన్నేళ్లుగా విద్యాభివృద్ధికి చేయూతనందిస్తూ నిరుపేద విద్యార్థుల ఉన్నతికి తోడ్పాటు అందిస్తున్న ఎంఈఓ చంద్రశేఖర్‌రెడ్డిని గ్రామస్తులు సన్మానించారు. సర్పంచ్ పద్మ, హెచ్ఎం వసంత పాల్గొన్నారు.


విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందజేస్తున్న దృశ్యం

## ఖాజాబి కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయం అందించిన మాజీ ఎమ్మెల్యే

**రాజాపూర్, ఆగస్టు 17 ప్రభాతవార్త :** రాజాపూర్ మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన ఖాజాబీ (52) అనారోగ్యంతో బాధపడుతున్న మంగళవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ పార్థీవదేహాన్ని సందర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి పరామర్శించి రూ. 5 వేల ఆర్థిక సహాయం మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ అందజేశారు. కార్యక్రమంలో రాజాపూర్ సీనియర్ నాయకులు, గోపాల్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, పోలేమోని లింగం, మైనార్టీ అధ్యక్షులు నసీర్, యూత్ కాంగ్రెస్ నాయకులు శివకుమార్, షబ్బీర్, రమేష్, ఖైసార్, జహంగీర్, ఖాజాపాషా, అంజయ్య, రాములు పాల్గొన్నారు.


కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే

## నేడు మండల స్థాయి ఫ్రీడమ్ కప్ క్రీడల పోటీలు..

**శ్రీరంగాపురర్,ఆగస్టు 17 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవంలో భాగంగా నేడు ఫ్రీడం కప్ మండల స్థాయి క్రీడల పోటీలు నిర్వహించడం జరుగుతుందని, మండల పాఠశాల స్థాయి ఫ్రీడమ్ కప్ పోటీలు కూడా నిర్వహిస్తున్నట్లు శ్రీరంగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.కురుమయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడా పోటీలలో 6వ తరగతి నుండి 10వ తరగతి చదివే విద్యార్థులకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, చెస్, లాంగ్ జంప్, షాట్‌ఫుట్, 100 మీటర్ల పరుగు పందెం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. వీటిలో ప్రథమ స్థానం పొందిన జట్లు ఈ నెల 19న వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించే జిల్లా స్థాయి పోటీలలో శ్రీరంగాపూర్ మండలం నుంచి ప్రాతినిథ్యం వహిస్తారని ఆయన తెలిపారు.

## ఓటర్‌కార్డు అనుసంధానం తప్పనిసరి.. - తహసిల్దార్ పి.యేసయ్య

**పాన్‌గల్, ఆగస్టు 17 ప్రభాతవార్త:** ప్రతి ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరిగా పాన్‌గల్ తహసిల్దార్ పి.యేసయ్య అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనం లో బూత్ లెవల్ అధికారులతో ఓటర్ జాబితా కు ఆధార్ అనుసంధానం చేసే కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎల్ఓ లను ఉద్దేశించి తహసిల్దార్ యేసయ్య మాట్లాడారు, మండలంలోని గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి ఓటరు జాబితాలో ఓటు హక్కు పొందిన ప్రతి ఒక్కరు ఆధార్ ను జాబితాకు అనుసంధానం చేయాలని సూచించారు. కొత్త ఓటరు నమోదు ప్రక్రియపై తహసిల్దార్ బిఎల్ఓ లకు అవగాహన కల్పించారు. ఈనెల నుండి బీఎల్ఓ లు ఇంటికి వెళ్లి ఓటరు కార్డుకు ఆధార్‌ను అనుసంధానం చేసే ప్రక్రియపు ప్రారంభించాలన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారంగా త్రి ఓటరు కి కొత్త ఎలక్ట్రానిక్ కార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్ లో కాని, తహసిల్దార్ కార్యాలయంలో కాని కొత్త ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ఎన్నికల కమీషన్ ఇచ్చిందని తెలిపారు. గతంలో ప్రతి ఏటా జనవరిలోనే కొత్త ఓటరు నమోదు కార్యక్రమం జరిగేదని వచ్చే ఏడాది నుండి జనవరి1, ఏప్రిల్1, జూలై1, అక్టోబర్1 తేదీల్లో కొత్త ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. 10 ఏళ్లు నిండిన యువతి యువకులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దర్ చక్రపాణి, మండల రెవెన్యూ ఇన్స్పక్టర్ మహేష్, తిరుపతయ్య, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు సువర్ణ, ఆపరేటర్లు, కె.సంతోష్, జగదీష్ కుమార్, పాల్గొన్నారు.


పాన్‌గల్ మండల కేంద్రంలో ఓటర్ జాబితా కు ఆధార్ అనుసంధానం పై బీఎల్ఓ లకు అవగాహన కల్పిస్తున్న తహసిల్దార్ యేసయ్య

## అంగన్‌వాడి కేంద్రంలో ముగ్గుల పోటీలు -ఆకట్టుకున్న రంగవల్లికలు

**లింగాల,ఆగస్టు 17 ప్రభాతవార్త :** స్వాతంత్ర వజ్రోత్సవాలను పురస్కరించుకుని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన లింగాలలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో గల అంగన్‌వాడి కేంద్రంలో బుధవారం నిర్వహించిన ముగ్గుల పోటీలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. కిశోర బాలికలు, తల్లులు వివిధ రంగులను ఉపయోగించి జాతీయ సమైక్యతను, దేశభక్తిని ప్రేరేపించే విధంగా వివిధ రూపాలలో వేసిన రంగవల్లికలు స్ఫూర్తిదాయకంగా నిలిచాయి. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి మాట్లాడుతూ స్వాతంత్ర సమరంలో తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయుల జీవిత చరిత్రలను పసిప్రాయంలో ఉన్న నేటి బాలలకు తెలియపరుచుతూ దేశభక్తిని, జాతీయ సమైక్యతను, శాంతి సౌభ్రాతృత్వాలను తెలియపరచుతూ రేపటి భావి భారత ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. జాతీయత భావాలను పెంచేందుకు ఈ వజ్రోత్సవాలు దోహదపడుతు న్నాయని అన్నారు. విద్య, ఆరోగ్యంతో పాటు మహిళలలో సామాజిక చైతన్యం తీసుకురావడానికి సద్వినియోగ పరచుకుం టూ వాటిని బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ముగ్గుల పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు గీత, పద్మ, సంధ్యారాణి, వనజ, వసంత, మౌనిక, భాగ్యమ్మ, తిరుపతమ్మ, గంగమ్మ, సిపిఎస్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.


పోటీలలో పాల్గొని ముగ్గులు వేసిన మహిళలు, విద్యార్థినిలు


విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

## నేడు ఘనంగా సర్వాయి పాపన్న372వ జయంతి వేడుకలు

**వనపర్తి టౌన్,ఆగస్టు 17 ప్రభాతవార్త:** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 372వ జయంతి వేడుకలు గురువారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జిల్లా సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి తెలిపారు. బుధవారం ఐడీఓసీ కాంప్లెక్స్‌లోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలపై, గౌడ సంఘాల ప్రతినిధులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం ఉదయం 10:30 నిమిషాలకు ఐడీఓసీ కార్యలయ సమావేశ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 372వ జయంతి వేడుకలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా హాజరవుతారని తెలిపారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, గౌడ సంఘాల నాయకులు, ప్రజలు, తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పలుస శ్రీనివాస్ గౌడ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్, మాజీ మున్సిపల్ చైర్మెన్ రమేష్ గౌడ్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు పార్థసారథి. ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు శ్రీనివాసులు గౌడ్, బి.శ్రీనివాసులు గౌడ్, ఇ.సురేష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, ఆకల బాబు గౌడ్, బి.ఈశ్వరయ్య, గౌడ్, పులిజాల బాలరాజ్ గౌడ్, ఆకల చౌడేశ్వర్ గౌడ్, సురింటెంట్ కె.విద్యాసాగర్, జూనియర్ అసిస్టెంట్స్ ఎం.అంజన్ రాజు, సలీం జావేద్, ఎండి బాసత్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న బీరం సుబ్బారెడ్డి

## దాసరిపల్లిలో పల్లెనిద్ర కార్యక్రమం

**గద్వాల క్రైమ్, ఆగస్టు 17 ప్రభాతవార్త :** నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మల్దకల్ మండలం దాసరిదొడ్డి గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లెనిద్ర కార్యక్రమంలో పలు సమస్యలు గుర్తించారు. గ్రామంలోని ప్రజలు పలు సమస్యలపై ఆవేదన వ్యక్తం చేశారు. దాసరిపల్లి నుండి బిజ్వారానికి ఎమ్మెల్యే గెలిచిన తక్షణమే బిటిరోడ్డు వేయిస్తానన్న హామీ మరిచిపోయారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ గ్రామ ప్రజలు తమ నిత్యావసరాల కోసం ఎక్కువగా ధరూర్‌కు వెళ్తుంటారు. ఈ గ్రామం నుండి భూరెడ్డిపల్లి దాకా కూడా రోడ్డు కావాలని డిమాండ్ చేశారు. పాఠశాల భవనం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పిడికెడు మట్టి కూడా తీయలేదని, డంపింగ్ యార్డు కోసం ఏర్పాటు చేసిన చోట కాకుండా ఊరిపక్కనే చెత్తను డంపింగ్ చేయిస్తున్నారని, పాఠశాల భవనం ముందర కట్టిన బాత్‌రూంలు నేటికి విద్యార్థులకు వినియోగంలోకి తీసుకురాలేదన్నారు. సవారమ్మ గుడి ముందు తవ్విన గుంత ప్రమాదకరంగా ఉందని, చిన్నపిల్లలు పడితే చాలా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. స్మశాన వాటికలో నిర్మించిన షెడ్డు అన్ని గ్రామాలలో సిమెంట్ స్లాబ్‌వేస్తే ఇక్కడ కేవలం రేకులతో నిర్మిచారని అన్నారు. బుధవారం ఉదయం గ్రామాలో వీధులలో తిరుగుతూ ప్రజలతో మాట్లాడుతూ నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా ఛైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ సమస్యలను తెలుసుకున్నారు. ఈ సమస్యల సాధనకు ఖచ్చితంగా పై అధికారుల దృష్టికి తీసుకుపోయి సమస్యల పరిష్కారం దిశగా పోరాటం చేస్తామని అన్నారు. పల్లెనిద్ర కార్యక్రమంలో రాత్రి గ్రామంలోనే బసచేయడం జరిగింది. కార్యక్రమంలో కన్వీనర్ లచ్చిబాబు, లవన్న, అవని, తిమ్మప్ప, లక్ష్మన్న, రంగస్వామి, రాముడు, రమేష్, సర్వేష్, శేఖర్, పరశురాముడు, గోపాల్‌రాజు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


పల్లెనిద్ర చేస్తున్న అధికారులు


వీధులలో పరిసరాలను పరిశీలిస్తున్న అధికారులు

## వీఆర్ఎల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తాం

### వీఆర్ఎల సమస్యలను పరిష్కరించాలని ఆర్డీఓకు వినతి

**కల్వకుర్తి, ఆగస్టు 17, ప్రభాతవార్త:** నీళ్లు, నిధులు, నియామకాల్లో తెలంగాణ ప్రాంత ప్రజలకు నష్టం కలుగుతుందనే ఉద్ధేశ్యంతో దశాబ్దాల పాటు పోరాటం సాగించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుందామని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిలుక బాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డిలు అన్నారు. బుధవారం వీఆర్ఎలు చేపట్టిన నిరవధిక సమ్మె 24వ రోజుకు చేరుకుంది. రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల వీఆర్ఏలు నిర్వహించిన భారీ ర్యాలీకి పలు రాజకీయ పార్టీల నాయకులు మద్ధతు పలికి ఆర్డీఓ రాజేష్‌కుమార్‌కు వినతి పత్రం అందించి ప్రసంగించారు. బంగారు తెలంగాణ పేరుతోసీఎం కేసీఆర్ మాయమాటలు చెప్పి నిరుద్యోగులు, రైతుల ఆత్మహత్యల అడ్డగా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని విమర్శించారు. సీఎం కేసీఆర్ బాధ్యతలు చేపట్టిన అనంతరం ఉద్యోగ కల్పన చేయకుండా ఈ ప్రాంత యువత ఊసురు తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయుల బదిలీల విషయంలో ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరించిన నేపథ్యంలో చరిత్రలో ఎన్నడు లేని విధంగా ఉద్యోగులు సైతం ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తమ బ్రతుకులు బాగుపడుతాయని యావత్ తెలంగాణ ప్రజలు ఆశించారు కానీ సీఎం కేసీఆర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత తెలంగాణ ప్రజల బ్రతుకుల్లో వెలుగులు నింపుతామని మాయమాటలు చెప్పడమే తప్ప ప్రజల బ్రతుకుల్లో ఇసుమంత మార్పు అయినా లేదన్నారు. వీఆర్ఎలను తన కళ్లలో పెట్టుకొని చూసుకుంటామని అసెంబ్లీ సాక్షిగా ప్రగల్భాలు పలికిన సీఎం కేసీఆర్ వీఆర్ఎలు 24 రోజులుగా తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మెలు చేస్తున్న కనీసం పట్టించుకోవడం లేదని విమర్శించారు. వీఆర్ఎల ఉద్యమానికి టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో సంపూర్ణ మద్ధతు ఉంటుందన్నారు. వీఆర్ఎలకు కేసీఆర్ అసెంబ్లీలో పెట్టిన మాదిరిగా పేస్కేల్‌ను ప్రకటించాలని, వీఆర్ఎల కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వీఆర్ఎల హక్కులను కేసీఆర్ ప్రభుత్వం భంగం కలిగించాలని చూస్తే టీడీపీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. వీఆర్ఎల హక్కుల పరిరక్షణ, వారి ఉద్యోగ భద్రత కోసం టీడీపీ ముందుండి పోరాడుతుందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాండుగౌడ్, గోపాల్, వీఆర్ఏల జేఏసీ నాయకులు నాగరాజు, రమేష్, రాజు, లక్ష్మయ్య, దయాకర్, సత్తయ్య, నిరంజన్, సిద్ధయ్య, రషీద్, రమేష్, ఝాన్సీ, పెంటయ్యతో పాటు పలు సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.


ఆర్డీఓ రాజేష్‌కుమార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

## పంద్రాగస్టున గద్వాలలో 8 మంది జననం

### - ఆర్టీసిలో ఉచిత ప్రయాణానికి అవకాశం

**గద్వాల క్రైమ్,ఆగస్టు 17 ప్రభాతవార్త :** భారత స్వతంత్ర వజ్రోత్సవాలు జరుపుకుంటున్న నేపథ్యంలో తెలంగాణ ఆర్టీసి ఆగస్టు 15న పుట్టిన పిల్లలకు 12 ఏళ్లు వచ్చే వరకు రాష్ట్రమంతటా బస్సులో ఉచిత ప్రయాణం చేయడానికి అవకాశం కల్పించింది. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధికారిక సమాచారం ప్రకారం 8 మంది చిన్నారులు ఆగస్టు 15న జన్మించారు. ఇందులో ఆరుగురు మగపిల్లలు, ఇద్దరు ఆడపిల్లలు కావడం గమనార్హం. వీరికి 12 ఏళ్లు వచ్చే వరకు రాష్ట్రమంతటా ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ఆర్టీసి బస్సులో ప్రయాణించవచ్చు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కండి -ఎస్సై నరేష్


రక్తదానం చేస్తున్న పోలీస్ సిబ్బంది

**మూసపేట,ఆగస్టు 17 ప్రభాతవార్త :** మండలంలోని స్థానిక పోలీస్ సిబ్బంది స్వాతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగం గా దేవరకద్ర మం డల పరిషత్ కార్యా లయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కార్యక్రమానికి మూసపేట పోలీస్ సిబ్బంది పాల్గొని రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎస్సై నరేష్ మాట్లాడుతూ ఆరోగ్యవంతులు ప్రతిఒక్కరు రక్తదానం చేసి, అత్యవసర సమయంలో ఇతరులకు ప్రాణదాతలు కావాలని పోలీస్ సిబ్బందిని కోరారు.

## 200ల రోజుకు చేరిన భూ నిర్వాసితులు సమ్మె

**గద్వాల క్రైమ్,ఆగస్టు 17 ప్రభాతవార్త :** చిన్నోనిపల్లి (గట్టు) మండలంలో నిర్మిస్తున్న చిన్నోనిపల్లి జలాశయాన్ని రద్దు చేయాలని కోరుతూ భూ నిర్వాసితులు నిర్వహిస్తున్న సమ్మె కొనసాగుతుంది. మంగళవారం నాటికి 200వ రోజుకు చేరింది. భూ నిర్వాసితుల పోరాట సమితి ఆధ్వర్యంలో రైతులు మౌన దీక్షలు చేశారు. అనంతరం రైతులకు ఎలాంటి ఉపయోగం లేని చిన్నోనిపల్లి జలాశయాన్ని రద్దు చేయాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు, చిన్నోనిపల్లి, చాగదోణ, ఇందువాసి రైతులు తదితరులు పాల్గొన్నారు.


శిబిరం వద్ద నినాదాలు చేస్తున్న నిర్వాసితులు

## విగ్రహ ప్రతిష్ట

**కెటిదొడ్డి,ఆగస్టు 17 ప్రభాతవార్త :** కెటిదొడ్డి మండల పరిధిలోని నందిన్నె గ్రామంలో ఇంద్రనగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమాల్లో గద్వాల మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ నందిన్నె ప్రకాష్‌రావు పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామ యువ నాయకుడు సందీప్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్

## ఘనంగా ఎంపీ రాములు జన్మదిన వేడుకలు

**కల్వకుర్తి, ఆగస్టు 17, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని జేపీనగర్‌లో ఎంపీ రాములు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జెడ్పీటీసీల సంఘం ప్రధాన కార్యదర్శి, కల్వకుర్తి జెడ్పీటీసీ పోతుగంటి భరత్ ప్రసాద్, జిల్లెల్ల గ్రామ సర్పంచ్ ఎముక జంగయ్యలు ఎంపీ రాములును గజమాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో గుమ్మకొండ రాజు, దారమోని గణేష్ తదితరులు ఉన్నారు.


ఎంపీ రాములును సన్మానిస్తున్న జెడ్పీటీసీ, పలువురు నాయకులు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం


మృతుని కుటుంబానికి ఆర్థిక సహయం అందజేస్తున్న ఆనంద్‌కుమార్

**కల్వకుర్తి, ఆగస్టు 17, ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం యంగంపల్లి గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ మాడెం శ్రీనివాస్‌కుమార్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు.మృతి చెందిన విషయం తెలుసుకున్న కల్వకుర్తి టీఆర్ఎస్ పార్టీ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. ఆనంద్‌కుమార్ వెంట మాజీ సర్పంచ్ గుమ్మకొండ రాములు, నాయకులు యాదగిరిరెడ్డి, నాయకులు కడల మల్లేష్, కిరణ్, చంద్రయ్య, దుర్గయ్య, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## కల్వకుర్తి నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నిక


కల్వకుర్తి నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం

**కల్వకుర్తి, ఆగస్టు 17, ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నికను బుధవారం పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో నిర్వహించారు. నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా జీ.కోటీశ్వర్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా వెంకటేష్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా యం.డి.యూసుఫ్‌బాబా, సలహాదారులుగా శేఖరాచారి, ఎండీ.మొహిన్‌ఖాన్, భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా తస్లీమొద్దిన్, కోశాధికారిగా కే.సంతోష్‌కుమార్, కార్యవర్గ సభ్యులుగా ఎండీ.తన్వీర్, మల్లేష్, జాహేద్, బాల్‌రాజు, హసన్, శ్రీశైలం, రమేష్‌లను ఎన్నుకున్నారు.

## బహదూర్ గూడెం పాఠశాల సందర్శన..

**పాన్‌గల్, ఆగస్టు 17 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బహదూర్‌గూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను బుధవారం ఎంపీడీఓ నాగేశ్వర్ రెడ్డి, మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ లు సందర్శించారు. పాఠశాలలోని తరగతి గదికి వెళ్లి విద్యార్థుల విద్యా సమస్యలను తెలుసు కున్నారు. పాఠశాల ఉపాధ్యా యులకు ఎంపీ డీఓ, ఎంఈఓ లు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు సాధ్యమైనంత మంది నిరుపేద



బహదూర్ గూడెంలో విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ నాగేశ్వర్‌రెడ్డి

కుటుంబాలకు చెందిన వారు ఉంటారని అందుకోసం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే లనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజనాన్ని అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వ బడికి చదువుకునేందుకు వచ్చే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు పని చేయాలన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం ఇప్పటికే కొన్ని పాఠశాలల్లో తెలంగాణ ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా అభివృద్ధి పనులు ప్రారంభించి శరవేగంగా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. మొదటి విడుత మన ఊరు మన బడి కార్యక్రమానికి ఎంపిక కాని పాఠశాలలో ఉన్న మరమ్మతు పనులను గ్రామ పంచాయితీ మండల పరిషత్ నిధులు కేటాయించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సీఆర్పీ గెవిందు, తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్ కార్డులను పంపిణీ చేసిన గ్రామసర్పంచ్



ఆసరా పెన్షన్ కార్డులను పంపిణీ చేసిన దృశ్యం

**పెంట్లవెల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గోప్లాపూర్ గ్రామంలో ఆసరా పెన్షన్ ధృవీకరణ కార్డులను గ్రామస ర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి అందజేశా రు. వృద్ధులకు ఆసరాగా, దివ్యాంగులకు భరోసాగా, వితంతు వులు, ఒంటరి మహిళలు, ఫైలే రియా బాధితులకు ఆదరువుగా, గీత కార్మికులకు అండగా చేయూతగా నిలుస్తున్నాయన్నా రు. ఆసరా పింఛన్ కార్డులను అందుకున్న అనంతరం లబ్ధిదారుల్లో ఆనందం వెల్లివిరిసింది. బ్యాంకు ఖాతాలో అతి త్వరలోనే నగదు జమవుతాయని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం రెండుసార్లు అధికారంలోకి వచ్చి ఆసరా పింఛన్ డబ్బులను అంతకు అంత చేసిందని సంబరపడ్డారు. గత ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వంలో రూ. 200ల పెన్షన్‌తో చాలీ చాలని జీవితాలు గడిపారని నేడు రూ. 2000లతో తమ ఖర్చులను తీర్చుకుంటున్నారని తెలిపారు. పంచయతీ కార్యదర్శి దిలీప్‌కుమార్, టిఆర్ఎస్‌పార్టీ గ్రామ అధ్యక్షుడు నాగిరెడ్డి, మంగలి వెంకటస్వామి, వేణుగోపాల్, శ్రీనివాసులు నాయుడు, ఫీల్డ్ అసిస్టెంట్ చింతలయ్య పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్

**రాజాపూర్,ఆగస్టు 17 ప్రభాతవార్త :** మండల కేంద్రం శివారులోని షా గార్డెన్స్‌లో జరిగిన వివాహ వేడుకలకు జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ హాజరై నూతన వధూవ రులను ఆశీర్వదించారు. అలాగే చిన్నవెల్లి గ్రామానికి చెందిన వారు జడ్చర్ల చంద్ర గార్డెన్‌లో నిర్వహించిన మరో వివాహ వేడుకలో ఎర్రశేఖర్ పాల్గొని నూతన వధూవ రులను ఆశీర్వదించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్‌రెడ్డి, బచ్చిరెడ్డి, ఖాజా అలిముద్దిన్, గోవర్ధన్‌రెడ్డి, నజీర్‌బేగం, నిత్యానందం, పోలేమోని లింగం, శివకుమార్, రమేష్ నాయక్, భరత్‌కుమార్ పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ అభ్యర్థుల రాతపరీక్ష నిర్వహణ కేంద్రాలను పరిశీలించిన జిల్లా అదనపు ఎస్పీ షాకీర్‌హుస్సేన్

**వనపర్తి క్రైం,ఆగస్టు 17 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాలో ఆగస్టు 28వ తేదీన నిర్వహించే కానిస్టేబుల్ అభ్యర్థుల ప్రాథమిక రాతపరీక్ష (ప్రిలిమినరి) కోసం ఎంపిక చేసిన పరీక్ష కేంద్రాలను నోడల్ అధికారి జిల్లా అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్, పరీక్షల కోఆర్డినేటర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ డా.చంద్రశేఖర్ బుధవారం కొత్తకోట, పెబ్బేరు లో పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల యాజమాన్యానికి పరీక్షలు ప్రశాంతమైన వాతావ రణంలో నిర్వహించేందుకు అధికా రులు సహకరిం చాలని సూచించారు. సీసీ కెమరాల పనితీరు, పరీక్షకు హాజరయ్యే



రాత పరీక్ష నిర్వహణ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు ఎస్పీ

అభ్యర్థులకు తాగునీటి వసతి, ఫర్నిచర్, వైద్యసదుపాయాలకు సంబంధించి కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేయాల్సిన ఇతర అవసరమైన సౌకర్యాలను నిర్వహణ గురించి జిల్లా కేంద్రంలో ఎన్నిక చేయబడ్డ మొత్తం 36 పరీక్ష కేంద్రాల యాజమాన్యం, ప్రభుత్వ విద్యాసంస్థల సంబందిత అధికారులకు వివరించారు. వీరితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న నాయకులు

**వెల్దండ, ఆగస్టు 17, ప్రభాతవార్త:** బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ నిర్వహిస్తున్న ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా టీఆర్ఎస్ నాయకులు చేసిన దాడిని ఖండిస్తూ హైదరాబాద్-శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారిపై బీజేపీ నాయకులు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండి సంజయ్ చేపడుతున్న ప్రజా సంగ్రామ యాత్రను టీఆర్ఎస్ పార్టీ నాయకులు అడ్డుకోవాలని చూస్తున్నారని, ఎవరెన్ని కుట్రలు పన్నినా ప్రజా సంగ్రామ యాత్ర ఆగదన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు జంగయ్యయాదవ్, రాజేందర్‌రెడ్డి, కుర్మిద్ధ యాదగిరి, కంతం రవికుమార్, దువ్వాసి రామస్వామి, మట్ట విష్ణుగౌడ్,రామకృష్ణ, అనిల్ తదితరులు ఉన్నారు.

## ఆసుపత్రి ముందు మృతుని కుటుంబీకుల ఆందోళన

**గద్వాల క్రైమ్,ఆగస్టు 17 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం తపెట్ల మోర్సు గ్రామానికి చెందిన బీసన్న (బెంజిమెన్) 65ను చంపిన వ్యక్తులను అరెస్టు చేసేదాకా పోస్టు మార్టం చేయరాదంటూ మృతుని కుటుంబ సభ్యులు ఆసుపత్రి ముందు భీష్మించుకు కూర్చున్నారు. గతంలో ఐదుసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు, ఆధారాలతో సహా మీముందు ఉంచుతాం ముందు నిందితులను అరెస్టు చేయాలంటూ పోలీసులతో వాగ్వాదానికి దిగారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

### -జిల్లా ప్రజా పరిషత్ ఛైర్‌పర్సన్ పెద్దపల్లి పద్మావతి బంగారయ్య
### -జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్, ఆగస్టు 17 ప్రభాతవార్త :** రక్తదానం ప్రాణదానంతో సమానమని నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజా పరిషత్ ఛైర్‌పర్సన్ పెద్దపల్లి పద్మావతి బంగారయ్య పేర్కొన్నారు. భారత స్వతంత్ర 75వ వజ్రోత్సవాల్లో భాగంగా బుధవారం జిల్లా ఆసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్, అదనపు కలెక్టర్ మనుచౌదరితో కలిసి ఆమె రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ



రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేస్తున్న కలెక్టర్

సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనేక అత్యవసర పరిస్థితుల్లో దాతలిచ్చిన రక్తం ప్రాణాలను నిలబెడుతుందని పేర్కొన్నారు. రక్తదాన ఆవశ్యకతను గుర్తెరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ వజ్రోత్సవంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల పరిధిలో రక్తదానానికి ఒకరోజు కేటాయించడం చాలా సంతోషమని అన్నారు. జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వజ్రోత్సవంలో భాగంగా బుధవారం అన్ని నియోజకవర్గాల పరిధిలో ప్రతి నియోజకవర్గానికి 75 మంది రక్తదాతలతో రక్తదాన శిబిరంలో పాలు పంచుకునేలా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. వైద్యారోగ్యశాఖ, రెడ్‌క్రాస్, జిల్లా ఆసుపత్రి జిల్లా వైద్యులు ఆయా నియోజకవర్గాల్లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి రక్తం అందేలా ప్రతి ఒక్కరు ప్రథమ కర్తవ్యంగా భావించి రక్తదాన శిబిరాల్లో పాల్గొనాలన్నారు. అనంతరం రక్తదానంలో పాల్గొన్న దాతలను అభినందించి, సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. కార్యక్రమంలో జిల్లా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా. రమాదేవి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రఘు, వైద్యులు డా. రోహిత్, డా. రమేష్‌చంద్ర, డిపిఆర్ఓ సీతారాం, రెడ్‌క్రాస్ జిల్లా కార్యదర్శి రమేష్, రెడ్‌క్రాస్ జూనియర్ కార్యదర్శి కుమార్ పాల్గొన్నారు.

# పోషకాహార లోపం భర్తీ చేసేందుకు ప్రత్యేక కిట్లు

### - ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్ రెడ్డి

**పాన్‌గల్, ఆగస్టు 17 ప్రభాతవార్త:** అంగవైకల్యం కలిగిన కిశోర బాలికల లో పోషకాహార లోపాన్ని భర్తీ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం శిశు సంక్షేమ శాఖ ద్వారా ప్రత్యేకమైన కిట్లు ఇస్తుందని పాన్‌గల్ మండల పరిషత్ అధ్యక్షుడు మామిళ్లపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో మండలంలోని గ్రామాలకు చెందిన 7 అంగవైకల్యం కిశోర బాలికలకు ఆయన పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం 11-14 సంవత్సరాలు కలిగిన వికలాంగుల బాలికల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు ప్రతిష్టాత్మకంగా కిట్లను అందిస్తుందన్నారు. మండల పరిధిలోని గ్రామాల్లో ప్రస్తుతానికి 7 మంది లబ్దిదారులకు కిట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. పథకాలను లబ్దిదారులకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కిశోర బాలికలకు హెచ్‌బి శాతాన్ని పరీక్షించి కిట్లు తీసుకున్న అనంతరం వచ్చిన హెచ్‌బీ పరిశీలించడం జరుగుతుందన్నారు. అన్ని పోషక విలువలు కలిగిన కిట్లను ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు.



పాన్‌గల్‌లో వికలాంగులకు పోషక కిట్లను అందజేస్తున్న ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్ రెడ్డి

కిట్లలో గోధుమలు, ఐరన్ మాత్రలు, సిరప్, డ్రై ఫ్రూట్స్, నెయ్యి తదితర వాటిని ఉచితంగా అందించామన్నారు. మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ల సహకారంతో మండలంలోని గ్రామాల్లో కొత్త అంగన్వాడీ భవనాల నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని, ప్రస్తుతం ఉన్న అంగన్వాడీ లలో విద్యుత్ కల్పించేందుకు తక్షణ చర్యలు చేపడతామని వెల్లడించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ చంద్రశేఖర్ నాయక్, మండల సర్పంచులు సంఘం అధ్యక్షుడు సింగిరెడ్డి గోపాల్‌రెడ్డి, ఎంపీడీఓ నాగేశ్వర్ రెడ్డి, ఐసీడీఎస్ సూపరిడెంట్ సూపర్‌వైజర్ సువర్ణ, వివిధ గ్రామాల్లో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యాలయాలకు సహాయం చేయడం పూర్వ జన్మ సుకృతం

### బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.నారాయణ

**వనపర్తి టౌన్, ఆగస్టు 17 ప్రభాతవార్త:** చిట్యాల తూర్పు తాండా గ్రామ పంచాయితీ లోని మహాత్మ జ్యోతిబా పూలె బీసీ గురుకుల పాఠశాలకు ప్రిన్సిపల్ కిరణ్ కుమార్ అభ్యర్థన మేరకు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.నారాయణ రూ.35 వేలు విలువైన ఎల్‌ఈడీ బల్బులను పాఠశాలలో ఏర్పాటు ఒక కార్యక్రమంలో ప్రిన్సిపల్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.నారాయణ మాట్లాడుతూ గురుకుల పాటశాల విద్యార్థుల సౌకర్యార్థం ఎల్‌ఈడీ బల్బులు అందించడం చాలా సంతోషంగా ఉందని, నా చిన్నతనంలో చదువుకోవడానికి ప్రభుత్వ పాఠశాలలు చాలా తక్కువగా ఉండేవని కొన్ని గ్రామాలకు కలిపి ఒక ప్రాథమిక పాఠశాల, మండల స్థాయిలో ఒక ఉన్నత పాఠశాలలు ఉండే రోజుల్లో కష్టపడి చదువుకున్నానని తెలియజేశారు. గతంలో విద్యార్థులకు ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేక విద్యకు దూరమయ్యారని, అందరికి విద్య అందించాలనే ఉద్దేశంతో సాంఘిక సంక్షేమ, బీసీ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి అందరు చదవాలి-అందరు ఎదగాలి అనే ఉద్దేశంతో విద్యను అందిస్తున్నారని ఈ క్రమంలో చిట్యాల



ఎల్‌ఈడీ బల్బుల వితరణ చేస్తున్న బీజేపీ జిల్లా కార్యదర్శి డి.నారాయణ

తూర్పు తాండాలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకులంలో లైట్ల కొరతతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని కిరణ్ కుమార్ నా దృష్టికి తీసుకురాగా నాకు తోచిన విధంగా ఎల్‌ఈడీ బల్బులు అందించడం జరిగిందని, భవిష్యత్తులో కూడా పాఠశాలలకు ఏదైనా అవసరం ఉంటే నా దృష్టికి తీసుకువస్తే తప్పక సహకరిస్తానని పాఠశాల యాజమాన్యానికి హామి ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి చిత్తారి ప్రభాకర్, జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు, మహేందర్, సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ పాల్గొన్నారు.

# న్యాక్ పీర్ టీంకు స్వాగతం పలికిన అలుమిని అధ్యక్షులు, ఎమ్మెల్యే





శ్రీశ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయంలో కమిటి సభ్యులు, ఆనాటి గద్వాల సంస్థాన్ ఆదేశీయులైన శ్రీ రాజాసీతారామ భూపాల్ బహదూర్ విగ్రహం వద్ద..

**గద్వాల ప్రతినిధి, ఆగస్టు 17 ప్రభాతవార్త :** బుధవారం గద్వాల జిల్లా కేంద్రదంలోని ఎంఎఎల్డీ డిగ్రీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పర్యవేక్షణకు వచ్చిన న్యాక్ బృంద కమిటి ఛైర్మన్ ప్రొ॥ రాకేష్‌గుప్తా వైస్ ఛాన్స్‌లర్, మహారాజా అగ్రసేన్ యూనివర్సిటీ, చండీఘర్, ప్రొ॥ దయాంజిత్ సాంధు, డిపార్టుమెంట్ ఆఫ్ సైకాలజీ, పంజాబ్ యూనివర్సిటీ, ధనంజయ్ తల్వాకర్, ప్రిన్సిపల్, జిఎస్ సైన్స్, ఆర్ట్స్, కామర్స్ కాలేజీ, మహారాష్ట్రలకు గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి శాలువాకప్పి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా న్యాక్ బృందం కమిటికి వేద బ్రాహ్మణులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం బృంద కమిటి శ్రీశ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయంలో ప్రత్యక్ష పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకుని, స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం కళాశాలలో పర్యటించి సౌకర్యాలను పరిశీలించారు. అదేవిధంగా డిగ్రీ కళాశాలలోని నూతనంగా ఏర్పాటు చేసిన మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ నూతన క్యాంటిన్‌ను రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. క్యాంటిన్‌లో న్యాక్ బృందం కమిటి టీ తాగారు. అనంతరం కళాశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆనాటి గద్వాల సంస్థాన్ ఆదేశీయులైన శ్రీ రాజాసీతారామ భూపాల్ బహదూర్ విగ్రహాన్ని పరిశీలించి, అనంతరం న్యాక్ బృందం ఎమ్మెల్యేతో కలిసి కళాశాలను సందర్శించారు.

***జిల్లా కలెక్టర్‌తో సమావేశమైన న్యాక్ పీర్ టీం సభ్యులు..***

గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతిరెడ్డి, ఎమ్మెల్యే బికెఎంఆర్, న్యాక్ పీర్ టీం సభ్యులు సమావేశమై కళాశాల అభివృద్ధికి సంబంధించి సమీక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, జడ్పీటిసి ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు మురళి, నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, శ్రీను, రాష్ట్ర ప్రైవేట్ కళాశాల అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు బిఎస్ ఆనంద్, అలుమిని సెక్రెటరీ అయ్యప్పరెడ్డి, తెరాస పార్టీ నాయకులు బండ్ల రాజశేఖర్‌రెడ్డి, కృష్ణయ్య, ఆలూరు రాముశెట్టి, జాంపల్లి భరత్‌రెడ్డి, అక్బర్‌భాషా, కాలేజీ ప్రిన్సిపల్ భూపతినాయుడు, లెక్చరర్లు శివారెడ్డి, హరి, కళాశాల పూర్వ విద్యార్థులు అప్సర్‌పాషా, వెంకయశ్వర్‌రావు పాల్గొన్నారు.

# ప్రజా సంగ్రామ యాత్రలో టీఆర్ఎస్ గూండాల దాడికి నిరసన

### - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ

**వనపర్తి టౌన్,ఆగస్టు 17 ప్రభాతవార్త:** సోమవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజాసంగ్రామ యాత్ర సందర్భంగా వరంగల్ జిల్లాలోని దేవరుప్పుల గ్రామంలో టీఆర్ఎస్ గూండాల దాడిని నిరసిస్తూ బీజేపీ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ 3వ విడుత ప్రజాసంకల్ప యాత్ర వరంగల్ జిల్లాలోకి ప్రవేశించిన సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నియోజకవర్గంలో శాంతియుతంగా కొనసాగుతున్న 3వ విడత ప్రజాసంగ్రామ యాత్ర పై టీఆర్ఎస్ గూండాలు కర్రలు, రాళ్లు విచక్షణారహితంగా జరిపిన దాడి యావత్ తెలంగాణ ప్రజలు చూశారని ప్రజాస్వామ్యంలో అధికార పార్టీ హామీలను విస్మరించిన సందర్భంలో ప్రతిపక్ష పార్టీలు ధర్నాలు పాదయాత్రలు చేయడం సహజమని ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన ప్రతి పక్షాలపై దాడులు సరికాదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ద్రోహులను రాష్ట్ర మంత్రి వర్గంలో చేర్చుకొని తెలంగాణ ఉద్యమకారులను బయటకు పంపి తెలంగాణకు తీవ్ర అన్యాయం చేస్తున్నాడని నీళ్లు, నిధులు, నియామకాల పై పోరాడి సాధించుకున్న తెలంగాణ ప్రజల భవిష్యత్ కొరకై ప్రజా సంగ్రామ యాత్రలో నిత్యం ప్రజల్లో మమేకమై సాగుతున్న యాత్ర రథసారథి బండి సంజయ్ పై దాడి చేయడం బీజేపీ పార్టీపై పెరుగుతున్న ప్రజల ఆదరణను చూసి ఓర్వలేక అధికార పార్టీ చేస్తున్న గూండాయిజంగా తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని విమర్శించారు. టీఆర్ఎస్ గూండాల దాడిలో నల్గొండ జిల్లా కు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

చెందిన సర్పంచు మల్లేశం పరిస్థితి విషమంగా ఉందని తీవ్రంగా గాయపడ్డ మల్లేష్ కు ఏదైనా జరిగితే దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని, నిన్న పరకాల నియోజకవర్గంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గురుప్రసాద్ పై టీఆర్ఎస్ గూండాలు దారికాచి దాడి చేయడం హీనమైన చర్య అని రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గానికి ఒక రూపాయి కూడా నిధులు విడుదల చేయని కేసీఆర్ ఉపెన్నికలు వచ్చిందంటే నిధులు వరదలా పారించడం రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని దుబ్బాక, నాగార్జున సాగర్, హుజూరాబాద్ తా.ఆగా రాబోతున్న మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న పది లక్షల పెన్షన్లు విడుదల చేస్తూ జీవీ చేయడం బీజేపీ పార్టీ విజయంగా భావిస్తున్నామని రానున్న ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీకి బుద్ది చెప్పి బీజేపీ అఖండ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్, ఉపాధ్యక్షుడు బండారు కుమారస్వామి, సంస్థాగత ప్రధాన కార్యదర్శి కేతూరి బుద్ధన్న, అధికార ప్రతినిధి పెద్దిరాజు, పట్టణ అధ్యక్షుడు బోయేళ్ల రామ్మోహన్, సోషల్ మీడియా మహేందర్ పాల్గొన్నారు.

## నాగాపూర్ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**రేవల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త:** రేవల్లి మండల కేంద్రంలోని నాగాపూర్ గ్రామ పంచాయితీ ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి గ్రామంలోను మరియు ఇతర గ్రామాల నుండి కూడా దాదాపు 80 మంది వర కు వచ్చి తమ కంటి చూపును పరీక్షించుకుని డాక్టర్ చెప్పిన సలహా, సూచ



కంటి చూపు పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

నలను తీసుకోవడం జరిగింది. దైవజనులు రమేష్ నాయక్ ద్వారా ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డా.శ్రీనయ్య, డా.రామరాజు, డా.శ్యామ్, డా.శివరాజు, గ్రామ సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ సునిత, ఎంపీటీసీ శ్రీశైలం యాదవ్, వెంకటయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు, బ్యాగుల వితరణ

**ఖిల్లాఘనపురర్, ఆగస్టు 17 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని పేద విద్యార్థులకు బుధవారం స్కూల్ బ్యాగులను పల్నాటి చెన్నకేశవులు రిటైర్డ్ హెచ్ఎం పుట్టిన రోజు సందర్భంగా కుమారుడు చిరాయువు పాఠశాల విద్యార్థినిలకు 60



విద్యార్థులకు స్కూల్ బ్యాగులను వితరణ చేసిన దృశ్యం

బ్యాగుల పంపిణీ చేశారు. అనంతరం కొంగరి రామకృష్ణ విద్యార్థినిలకు 300 నోట్ పుస్తరాలు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి దాతలు సహకరించాలని ఉపాధ్యాయులు కోరారు. విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలు వితరణ చేసిన వారికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సామాజక కార్యకర్త కమ్మరి గోపి, పల్నాటి దీర్ఘాయువు, చిరయువు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు కూలిన ఇల్లు

### - ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు

**రాజాపూర్,ఆగస్టు 17 ప్రభాతవార్త :** రాజాపూర్ మండలం నర్సింగ్‌తండా గ్రామ పంచాయతీలోని ఇబ్రహింపల్లి గ్రామానికి చెందిన మొగిలి లక్ష్మయ్య మొగిలి సత్తయ్యలకు చెందిన ఇల్లు గతకొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు బుధవారం పూర్తిగా కూలిపోయింది. ప్రస్తుతం తలదాచుకుంటున్న ఇల్లు



కూలిపోయిన ఇంటిముందు మొగిలి లక్ష్మయ్య, మొగిలి సత్తయ్య

కూలిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఆ కుటుంబ సభ్యులు ఉన్నారు. తెలంగాణ ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తమను ఆదుకోవాలని బాధితులు మొగిలి లక్ష్మయ్య, మొగిలి సత్తయ్య కోరుతున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**అడ్డాకుల, ఆగస్టు 17, ప్రభాతవార్త:** బిజెపి మండల ఉపాధ్యక్షులు బుచ్చన్న యాదవ్ సోదరుడు ఈర్ల మల్లేష్ అనారోగ్యంతో బుదవారం మృతి చెందారు. జిల్లా బిజెపి అధికార ప్రతినిధి కందూరు రమేష్ సాయంత్రం మల్లేష్ భౌతిక కాయానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం 5



ఆర్థిక సాయం అందిస్తున్న కందూరు రమేష్

వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. భూత్పూర్ మండల అధ్యక్షులు రవిందర్, అన్నాసాగర్ మాజీ సర్పంచు ఆంజనేయులు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి నాయక్, నాయకులు రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మిల్క్ క్యాంటిన్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే

**గద్వాల,ఆగస్టు 17 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని సిఐ కార్యాలయం ఎదురుగా నూతన మిల్క్ క్యాంటిన్ షాపును గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. షాప్ యజమాని ఎమ్మెల్యేకు, ఛైర్మన్‌లకు శాలువా కప్పి,



మిల్క్ క్యాంటిన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. మిల్క్ క్యాంటిన్‌లో ఎమ్మెల్యే వస్తువులు కొనుగోలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ రామేశ్వరమ్మ, కౌన్సిలర్లు మురళి, నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, శ్రీను, తెరాస పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

### -కానిస్టేబుల్ జ్యోతికాంత్

**గద్వాల,ఆగస్టు 17 ప్రభాతవార్త :** స్వాతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని బుధవారం జిల్లా కేంద్రమైన ప్రభుత్వ ఆసుపత్రి క్యాంపు కార్యాలయంలో చింతలకుంట యువత జిల్లా ఎస్పీ రంజన్ రతన్‌కుమార్ ఆదేశాల మేరకు సిహెచ్ కురుమయ్య ఆదేశాల



రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేస్తున్న కానిస్టేబుల్

మేరకు కానిస్టేబుల్ జ్యోతికాంత్ ఆధ్వర్యంలో రక్తదానం చేశారు. ఈ మేరకు శిబిరాన్ని సందర్శించిన కానిస్టేబుల్ జ్యోతికాంత్ రక్తదాతలను ఆప్యాయంగా పలకరిస్తూ రక్తదాన ధృవీకరణ పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలులుగా నిలవాలన్నారు. కార్యక్రమంలో చింతలకుంట యువత వీరేష్‌గౌడ్, విజయ్‌గౌడ్, రామేశ్వర్‌రెడ్డి, లోకనాథ్‌రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, తిరుమలనాయుడు, మౌల తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక జాతీయ గీతాలాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్



**నాగర్‌కర్నూల్, ఆగస్టు 16 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు నాగర్‌కర్నూల్ జిల్లాలో నిర్వహించిన జాతీయ గీతాలాపన కార్యక్రమంలో ప్రజలందరు పాల్గొని విజయవంతం చేసినందుకు జిల్లా కలెక్టర్ సి. ఉదయ్‌కుమార్ అభినందనలు తెలిపారు. మంగళవారం ఉదయం 11.30 గం.లకు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, అన్నిమండలాలు, ప్రతిగ్రామ పంచాయతీలో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, వ్యాపార సముదాయాలు ప్రతిచోట ఏకకాలంలో జాతీయ గీతాలాపన నిర్వహించడం జరిగిం దన్నారు. ఎప్పుడు హడావిడి, సౌండ్ పొల్యూషన్‌తో ఉండే నాగర్‌కర్నూల్ పట్టణంలో ఉదయం 11.25గం.లకు రోడ్డుమొత ం బ్లాక్‌చేసి 11.40గం.లకు ఏకకాలంలో పట్టణంలోని ప్రజలు, విద్యార్థులు, పోలీసులు, ఉద్యోగులు ప్రతిఒక్కరు కుల, మత వర్గ, లింగ విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరు జాతీయ గీతాలాపన చేయడం గొప్ప విజయమని కొనియాడారు. వజ్రోత్సవాల్లో భాగంగా రాబోయే 5 రోజులు జరిగే వివిధ కార్యక్రమాలకు సైతం ప్రజల భాగస్వామ్యం అవసరమని ముఖ్యంగా రేపు జరిగే రక్తదాన శిబిరంలో జిల్లా వ్యాప్తంగా ఆరోగ్యవంతమైన యువతీ, యువకులు రక్తదానం చేసి ఆరోగ్య పరంగా ఆపదలో ఉన్న సాటి వ్యక్తికి జీవనదానం చేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రంకొరకు తమ కుటుంబాలను, తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి అమరులైన ఎందరో మహనుభావులను స్మరించుకోవడానికి, స్వాతంత్రం వచ్చాక ఈ75సంవత్సరాల్లో భారతదేశం సాధించిన అభివృద్ధి గురించి స్మరించుకోవడానికి కేంద్ర, రాష్ట్రప్రభుత్వం స్వతంత్ర వజ్రోత్సవాలు నిర్వహించడం జరుగు తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మనోహర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ మనుచౌ దరి, అదనపు కలెక్టర్, రెవెన్యూ మోతిలాల్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**-రూ.30 వేల ఆర్థిక సహాయం అందజేత**

**తెల్కపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన భోగరాజు చెన్నయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి మంగళవారం పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండల పరిధిలోని రామ్‌రెడ్డిపల్లి గ్రామానికి చెందిన భాషన్న కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించి రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా మండల కేంద్రానికి చెందిన బిషాన్‌బీ అనారోగ్యానికి గురై మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ హనుమంతరావు, రైతుబంధు మండల అధ్యక్షులు మాధవరెడ్డి, ఎంపిటిసిలు ఆర్. రమేష్, లక్ష్మమ్మ, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ మామిళ్లపల్లి యాదయ్య, మాజీ సింగిల్ విండో ఛైర్మన్ లక్ష్మారెడ్డి, సుందర్‌రెడ్డి, బాషమౌనిరాములు, టౌన్ అధ్యక్షుడు సత్యం, పర్వతాలు, టిఆర్‌ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు కాశమ్మ, రాంరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ యాదవరెడ్డి, తిరుమల్‌రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు గౌస్‌మైనొద్దిన్, ఆవుల ఆంజనేయులు, కడుకుంట్ల అచ్యుతారెడ్డి, నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్‌పేయి వర్ధంతి

**అయిజ, ఆగస్టు 16 ప్రభాతవార్త :** పట్టణంలోని బిజెపి కార్యాలయంలో మంగళవారం మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారి వాజ్‌పేయి వర్ధంతిని మండల బిజెపి నాయకులతో కలిసి జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు రామచంద్రరెడ్డి వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి వాజ్‌పేయిని మనం చిరకాలం స్మరించుకోవాలని ప్రపంచ దేశాలను ఎదిరించి మన భారతదేశంలో అణుబాంబు తయారీని చేపట్ట ి విజయం సాధించారని దేశంపట్ల దీక్ష దక్షతలు ఉన్న నేతగా వాజ్‌పేయి మన్ననలు పొందారని వారిని స్మరించుకోవడం మనందరి బాధ్యతగా మెలగాలని సూచించారు. పట్టణ అధ్యక్షులు నరసింహయ్యశెట్టి, అలంపూర్ ఐటి కన్వీనర్ నవీన్‌కుమార్, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రదీప్‌కుమార్, బిజెవైఎం మండల అధ్యక్షులు తూముకుంట అంజి, బిజెవైఎం పట్టణ అధ్యక్షులు అంజి, పట్టణ ఉపాధ్యక్షుడు అశోక్, ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షులు లక్ష్మణాచారి, ఉపాధ్యక్షులు బ్రహ్మయ్య ఆచారి, మైనార్టీ మోర్చా అధ్యక్షులు షరీఫ్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు పట్టణ కదుమంచి ఆది, మండల ఏసు, ఓబిసి ప్రధాన కార్యదర్శి వినోద్ ఆచారి, ఓబిసి కార్యవర్గ సభ్యుడు ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

## గద్వాలలో న్యాయవాదుల విధుల బహిష్కరణ

**నడిగడ్డ, ఆగస్టు 16 ప్రభాతవార్త :** నల్గొండ జిల్లాకు చెందిన న్యాయవాది గాడే విజయ్‌రెడ్డి దారుణ హత్యను నిరసిస్తూ గద్వాల బార్ అసోసియేషన్ మంగళవారం కోర్టు విధులను బహిష్కరించింది. ఈ సందర్భంగా బార్ అధ్యక్షులు బి.శోభారాణి, ప్రధాన కార్యదర్శి మండ్ల మధుసూదన్‌బాబులు మాట్లాడుతూ విజయ్‌రెడ్డి హత్య జరిగాక దోషులను వెంటనే అదుపులోకి తీసుకోవడంలో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. సిట్‌ను ఏర్పాటు చేసి దోషులకు సత్వరంగా శిక్ష పడేలా చేయాలని వారు డిమాండ్ చేశారు. న్యాయవాదుల రక్షణకోసం కఠిన చట్టం తీసుకురావాలన్నారు. అనంతరం బార్ అసోసియేషన్‌లో న్యాయవాదులు రెండు నిమిషాలు మౌనం పాటించి విజయ్‌రెడ్డి మృతిపట్ల తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు కృష్ణమూర్తి, మనోహర్, పూజారి శ్రీధర్, పూజారి శ్రీనిత, శ్రీజ, షఫిఉల్లా, సురేష్, సత్యనారాయణ, చందు, వెంకట్రాంరెడ్డి, వినోదచారి, మురళి, శ్రీనివాసులు, శ్రీకాంత్, మన్సూర్, ఖాజా, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## సమయ పాలన పాటించని ఉపాధ్యాయులు...

**-ప్రార్థన చేపించిన వార్డు సభ్యులు**



**వెల్దండ, ఆగస్టు16, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ వేల కోట్ల రూ॥లు ఖర్చు పెడుతున్న ఎక్కడో ఓ చోట ప్రభుత్వం యొక్క ఆచరణలో అమలుకు నోచుకోవడం లేదు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లింది. పాఠశాలకు వస్తున్న విద్యార్థులకు, తల్లిదండ్రులకు నమ్మకం కలిగించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉన్నది. కానీ అందుకు భిన్నంగా మండల పరిధిలోని పలు పాఠశాలలకు ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. వెల్దండ మండల పరిధిలోని చెర్కూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఒక ప్రధానోపాధ్యాయుడు, ఇద్దరు ఉపాధ్యాయులు విధులు నిర్వర్తిస్తున్నారు. మంగళవారం పాఠశాల సమయానికి రావాల్సిన ఉపాధ్యాయులు సమయానికి మించి 45నిముషాలు గడించిన ఉపాధ్యాయులు రాకపోవడంతో విషయాన్ని తెలుసుకున్న వార్డు సభ్యులు భీమరాజు విద్యార్థులతో ప్రార్థన చేయించారు. ఇట్టి విషయంపై ఎంఈఓను **వివరణ కోరగా...** సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామని, పాఠశాలను సందర్శించి సమయపాలన పాటించని ఉపాధ్యాయులకు మెమోలు జారీ చేస్తామన్నారు.

## మూసపేటలో సామూహిక జాతీయ గీతాలాపన

**మూసపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో భారతదేశ స్వతంత్ర 75వ వజ్రోత్సవాల్లో భాగంగా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 11.30 గం.లకు బస్టాండ్ చౌరస్తాలో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థినీ, విద్యార్థులు హాజరై సామూహిక గీతాలాపన చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామప్రజలు, అధికారులు, మండల ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## పదవ తరగతి టాపర్లకు ప్రోత్సాహం అందజేత

**కొల్లాపూర్, ఆగస్టు 16 ప్రభాతవార్త :** క్లాస్‌మెట్ క్లబ్ ఆధ్వర్యంలో పదవ తరగతి టాపర్లకు ప్రోత్సాహం అందజేశారు. కొల్లాపూర్ రెవెన్యూ డివిజన్ అధ్యక్షుడు పతంజలి శంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని 11 ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతిలో ప్రథములుగా నిలిచిన 12 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 1116 అందజేసి విద్యార్థినీ, విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో స్థానిక ఎంఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, స్థానిక సబ్ ఇన్స్‌పెక్టర్ బాలవెంకటరమణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. క్లాస్‌మెట్ క్లబ్ సైన్స్ సలహాదారుడు రామచంద్రరావు, క్లాస్‌మెట్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కాశిపురం మహేష్, కార్యదర్శి రమేష్, మండల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేద బాలికలను బడిలో చేర్చాలి

**తహసిల్దార్ జె. సువర్ణరాజ్**



**చిన్నచింతకుంట, ఆగస్టు 16 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద, అనాథ బాలికలు చదువుకు దూ రంగా ఉంటూ నిరక్షరాస్యులుగా మారుతున్నారని తహ సిల్దార్ సువర్ణరాజు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం గ్రామ సచివాలయం ముందు ఆపరేషన్ మెర్సీ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద, అనాథ బాలికలకు నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్ర మానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామాలలో చదువు మానేసిన బాలికలు, పేద, జోగిని బాలికలు, తండ్రి లేదా తల్లిలేని బాలికలను ఉన్నత స్థితికి తీసుకొచ్చేందుకు ఆపరేషన్ మెర్సీ ఇండియా ఫౌండేషన్ చేయూతను అందిస్తున్నందుకు ఆయన అభినందించారు. అనాథ, నిరుపేద బాలికలను వృత్తి శిక్షణలో భాగంగా టైలరింగ్, కంప్యూటర్ శిక్షణ ఇవ్వనున్నట్లు ఓఎంఐఎఫ్ జిల్లా కో ఆర్డినేటర్ హాజమ్మ తెలిపారు. చిన్నచింతకుంట మండలం నుండి 70 మంది బాలికలకు నిత్యావసర వస్తువులను అందజేశారు. అనంతరం సర్పంచ్‌తో పాటు అధికారులకు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ మోహన్‌గౌడ్, ఎస్పై భాగ్యలక్ష్మిరెడ్డి, ఆయా రాజకీయ నాయకులు కురువ రమేష్, యాకోబ్, పొర్ల వెంకటేష్, ప్రతాప్, ఐఎంఐఎఫ్ నిర్వాహకులు స్టీవా, మండల కో ఆర్డినేటర్ ఎల్లప్ప, మెడికల్ కో ఆర్డినేటర్ శ్యాంసన్, ఫీల్డ్ కో ఆర్డినేటర్లు ప్రశాంత్, హనుమంతు, రజని, లక్ష్మి, నిర్మల పాల్గొన్నారు.

# వజ్రోత్సవాల్లో సామూహిక జాతీయ గీతాలపన...



పట్టణంలో సామూహిక జాతీయ గీతాలపన చేస్తున్న దృశ్యం



జాతీయ గీతాలపన చేస్తున్న దృశ్యం



జాతీయ గీతాలాపన చేస్తూ సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే, అధికారులు

**కల్వకుర్తి, ఆగస్టు16, ప్రభాతవార్త:** భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో నిర్వహిస్తున్న వజ్రోత్సవాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో సగటు మనిషికి కూడా జాతీయ జెండా విలువలను తెలిసే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ, ఏఓ, ఎపీఎం శాఖల అధికారులతో పాలమూరు చౌరస్తాలో సామూహిక జాతీయ గీతాలపన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకు ముందు పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులతో జాతీయ జెండాలను చేతపట్టుకొని పట్టణంలోని పురవీధుల గుండా ప్రజా ప్రతినిధులతో కలిసి అమరు లను స్మరిస్తూ పాలమూరు చౌరస్తాకు చేరుకొని ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి తెచ్చుకున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వజ్రోత్సవ కార్యక్రమంలో ఘనంగా నిర్వహించుకోవడం సంతోషమని పేర్కొన్నారు. వజ్రోత్సవాల్లో నిర్వహించే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేసేందుకు కలిసికట్టుగా రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మ సత్యం, వైస్ ఛైర్మన్ షాహేద్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్, ఎంపీపీ సామ మనోహర చెన్నకేశవ, డీఎస్పీ గిరిబాబు, సీఐ సైదులు, ఎస్ఐలు రమేష్, వెంకట్‌రెడ్డి, ఆర్డీఓ రాజేష్‌కుమార్, తహసీల్దార్ రాంరెడ్డి, మున్సిపల్ కమీషనర్ జాకీర్ అహ్మెద్, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు ఉన్నారు.

**తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో...**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పిలుపు మేరకు కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామంలో దారమోని కృష్ణయ్య వ్యవసాయ పొలంలో వరి నాట్లు వేస్తున్న వరి రైతు కూలీలతో కలిసి తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు దారమోని గణేష్ ఆధ్వర్యంలో సామూహిక జాతీయ గీతాలపన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జాగృతి సభ్యులు, రైతులు తదితరులు ఉన్నారు.

**వెల్దండలో మారుమోగిన జాతీయ గీతాలపన...**

స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా వెల్దండ మండల కేంద్రంలోని హైదరాబాద్-శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారిపై వివిధ



జాతీయ గీతాలాపనలో పాల్గొన్న వివిధ పాఠశాలల విద్యార్థులు

పాఠశాలలకు చెందిన విద్యార్థులు, మహిళా, యువజన సంఘాలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు 11.30గంటలకు చేరుకొని సామూహిక జాతీయ గీతాలపన చేపట్టారు. కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ మోహన్‌లాల్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఎస్ఐ నర్సింహ్ములు, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, ఎంపీఓ సునిత, ఏఓ మంజుల, ఎపీఎం రాములునాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, ఆయా పార్టీల నాయకులుయెన్నం కృష్ణారెడ్డి, మట్ట వెంకటయ్యగౌడ్, హెచ్ఎంలు అంజయ్య, జైపాల్‌రెడ్డి, శ్రీనివాసులు, పుష్పలత, జైపాల్‌రెడ్డి, జంగయ్య యాదవ్, జూలూరి బాలస్వామి, శేఖర్, ఎర్ర శ్రీను, శంకర్, గజిని శ్రీను, కృష్ణారెడ్డి, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

**ప్రతి ఒక్కరు దేశభక్తిని అలవర్చుకోవాలి**

**-ఎర్రవల్లిచౌరస్తాలో ఎమ్మెల్యేఆధ్వర్యంలో జాతీయ గీతాలాపన**

**-గీతాలాపనలో పాల్గొన్న 1500ల మంది విద్యార్థులు**

**ఇటిక్యాలలో..** ప్రతి ఒక్కరు దేశభక్తిని అలవర్చుకుని జాతీయ సమైక్యతకు పాటుపడాలని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం విద్యార్థులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భారత స్వతంత్ర వజ్రోత్సవాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం 11.30 గం.లకు ఎక్కడి వారు అక్కడే పాల్గొని జాతీయ గీతాలాపన కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వ పిలుపుతో మండల పరిధిలోని పదవ పటాలంలో అసిస్టెంట్ కమాండెంట్ సాంబశివరావు ఆధ్వర్యంలో జాతీయ గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. 44వ నంబర్ జాతీయ రహదారి ఎర్రవల్లి చౌరస్తాలో అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం, ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్, సిఐ సూర్యనాయక్, తహసిల్దార్ సుబ్రమణ్యంల ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 1500ల మంది విద్యార్థినీ, విద్యార్థులు, టిఆర్ఎస్ నాయకులు, ప్రజలు, వాహనదారులు కలిసి జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం మాట్లాడుతూ మహనీయుల త్యాగాల ఫలితంగా భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని వారి త్యాగాలు మరువలేనివని రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు భారత స్వతంత్ర దినోత్సవ వజ్రోత్సవాలను పురస్కరించుకుని అందరం ఒకేచోట చేరి ఒకే సమయానికి జాతీయ గీతాలాపన చేయడం చరిత్రలో నిలుస్తుందన్నారు. ప్రతి ఒక్కరు దేశభక్తిని జాతీయ సమైక్యత కోసం పాటుపడాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. బీచుపల్లి గురుకుల పాఠశాల, కస్తూర్బాగాంధి విద్యాలయం, సరస్వతి టెక్నో పాఠశాల, ఏకశిల ఇంటర్నేషనల్ పాఠశాల, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల, అయిజ గురుకుల పాఠశాలలకు చెందిన సుమారు 1500లమంది విద్యార్థులు ఉదయం పదిన్నర గంటల నుండి ఎర్రవల్లి చౌరస్తాలో జాతీయ జెండాలను చేతపట్టుకుని దేశభక్తిని చాటుకున్నారు. అంతేకాక బీచుపల్లి గురుకుల పాఠశాల విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, పాఠశాలలు, పంట పొలాల్లో కూడా ఒకేచోట చేరి జాతీయ గీతాలాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు డా. అజయ్, ఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డి, జడ్పీటిసి హనుమంతురెడ్డి, పుటాన్‌దొడ్డి సింగిల్ విండో ఛైర్మన్ రంగారెడ్డి, అలంపూర్ మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ రాందేవ్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గిడ్డారెడ్డి, ఎర్రవల్లి సర్పంచ్ రవి, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు నీలి శ్రీనివాసులు, గుమ్మ గోవర్ధన్, సుధాకర్‌రెడ్డి, నరసింహారెడ్డి, కృష్ణసాగర్, ఎంఈఓ రాజు, ఎంపిఓ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ అజిత్, ఆర్ఐ ప్రశాంత్‌గౌడ్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన శ్రీ మాత పోచమ్మ బోనాలు...



పూజలు నిర్వహిస్తున్న మున్సిపల్ ఛైర్మన్, కౌన్సిలర్లు

**కల్వకుర్తి, ఆగస్టు 16, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలో శ్రీ మాత పోచమ్మ బోనాలు మంగళవారం అంగరంగా వైభవంగా నిర్వహించారు. బోనాల ఉత్సవాల్లో మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మ సత్యం, టీఆర్ఎస్ పార్టీ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్ స్థానిక కౌన్సిలర్లతో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల మొదటి రోజులో భాగంగా అమ్మవారికి కుంకుమార్చనలతో పాటు వేరే కార్యక్రమాలను ఆలయ అర్చకులు చేపట్టారు. పట్టణంలో పలువురు మహిళలు అమ్మవారికి భోనం కుండల్లో నైవేధ్యాలను తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. ఉత్సవాల్లో పాల్గొన్న ప్రజా ప్రతినిధులను ఆలయ నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించా రు. కార్యక్రమంలో మాజీ ఛైర్మన్ రాచోటి శ్రీశైలం, పీఏసీఎస్ ఛైర్మన్ జనార్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు నూనెయాదమ్మ, శ్రీనివాస్, సూర్యప్రకాష్‌రావు, గోపిరెడ్డి లక్ష్మీరాంరెడ్డి, చైతన్య కిశోర్‌రెడ్డి, మంజుల రాఘవేందర్‌గౌడ్, తలసాని సౌజన్య, ఏజాస్, గోరటి శ్రీనివాసులు, బావండ్ల మంజుల, చందన, శ్రీధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ షాన్‌వాజ్‌ఖాన్, కోఆప్షన్ సభ్యులు మనోహర్‌రెడ్డి, నాయకులు చిన్న రాంరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, హన్మనాయక్, సతీష్, చిన్న, బావండ్ల మధు, మదన మురళి, ఆనంద్‌గౌడ్, బొమ్మ ఆంజనేయులు, సుధాకర్, రామకృష్ణ, కేశవులు, రమాకాంత్‌రెడ్డి, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, శివ, ఉత్సవ కమిటీ అధ్యక్షులు బొట్టు రాజు, కోశాధికారి రుక్కులు, స్వామి, శాలీవాహన సంఘం అధ్యక్షులు సత్యం, శ్రీనివాస్, చంద్రయ్య తదితరులు ఉన్నారు.

# వృద్ధులకు అండగా నిలుద్దాం...

**- స్వాతంత్ర్య వజ్రోత్సవాల నిర్వహణ గర్వకారణం... - డీడబ్ల్యూఓ టీయూ వెంకటలక్ష్మి**



స్వెటర్లు పంపిణీ చేస్తున్న డీడబ్ల్యూఓ టీయూ వెంకటలక్ష్మి

**కల్వకుర్తి, ఆగస్టు 16, ప్రభాతవార్త:** జీవిత చరమాంకంలో చివరి దశలో ఉన్న వృద్ధులపై వివక్ష చూపకుండా, అండగా నిలుద్దామని జిల్లా సంక్షేమాధికారి టీయూ వెంకటలక్ష్మి కోరారు. స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో ప్రతి ఒక్కరు పాల్గొనడం గర్వకారణమని ఆమె పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలో ప్రజల భాగస్వామ్య సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో 9వ రోజు మంగళవారం కొనసాగాయి. వృద్ధాశ్రమంలో వృద్ధులకు అంగన్‌వాడీ టీచర్లు, స్వెటర్లు పండ్లను సమకూర్చారు. ఈ కార్యక్రమానికి డీడబ్ల్యూఓ టీయూ వెంకటలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై వృద్ధులకు స్వెటర్లు, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీడబ్ల్యూఓ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా నిర్వహిస్తున్న స్వాతంత్ర్య వజ్రోత్సవాలను విజయవంతం చేస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వృద్ధులకు స్వెటర్లు, పండ్లను సమకూర్చిన అంగన్‌వాడీ టీచర్లను డీడబ్ల్యూఓ వెంకటలక్ష్మి అభినందించారు. పీబీఎస్ వృద్ధాశ్రమ నిర్వాహకులు పీ.వెంకటయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి, అంగన్‌వాడీ టీచర్లు, వృద్ధాశ్రమ సిబ్బంది, వృద్ధులు తదితరులు ఉన్నారు.

# జిల్లాలో కవులకు కొదవలేదు:జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్



మాట్లాడుతున్న ఇంఛార్జి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 16 ప్రభాతవార్త :** కవులు, కళాకారులకు కొదవలేని జిల్లా మహబూబ్‌నగర్ జిల్లా అని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి అన్నారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో స్వతంత్ర స్ఫూర్తి- వజ్రోత్సవ దీప్తి అన్న అంశంపై నిర్వహించిన కవి సమ్మేళనానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్‌గానే కాక కవయిత్రి కూడా అయిన ఆమె ఈ సందర్భంగా కవిత చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లా ఎందులోనూ వెనకబడి లేదని, ముఖ్యంగా సంస్కృతి సాహిత్యంలో ఎవరికి తీసిపోని విధంగా జిల్లాలో ఎంతోమంది కవులు, కళాకారులున్నారని అన్నారు. కవులతో పాటు, జిల్లాలో కవయిత్రుల సంఖ్య కూడా పెరుగుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఇంఛార్జి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా కవులు తెలుగు భాష ద్వారా వారి భావాలను వ్యక్తికరించేందుకు ఇది మంచి అవకాశమని అన్నారు. జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ కోడుగల్ యాదయ్య, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.సీతారామారావు మాట్లాడుతూ సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు సమావేశానికి అధ్యక్షత వహించారు. జిల్లా హౌసింగ్ ఈఈ వైద్యం భాస్కర్, డిఎస్ఓ వనజాత, మైనార్టీ సంక్షేమ అధికారి ఇందిర, డిపిఓ, సిపిఓ, సోషల్ వెల్ఫేర్ డిడిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవులు, స్వతంత్ర స్ఫూర్తి - వజ్రోత్సవ స్ఫూర్తిపై కవితలను చదివి వినిపించారు.

# మండలంలో ప్రభుత్వ భూములు కబ్జా..

**- దొంగ సర్టిఫికెట్లతో ప్రభుత్వ భూములు ఆక్రమణ - 250 గజాలు సర్టిఫికెట్‌తో కోటి 80 లక్షలకు విక్రయం**



ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేస్తున్న దృశ్యం

**మక్తల్, ఆగస్టు 16 ప్రభాతవార్త :** మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూమి ఎలాంటి అనుమతులు పొందకుండా దొంగ సర్టిఫికెట్‌తో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి దానిని ప్రభుత్వం ద్వారా పొందినట్లు సర్టిఫికెట్లు పుట్టించుకుని తదనంతరం మక్తల్‌లో ఓ వ్యాపార వేత్తకు కోటి 20 లక్షలకు విక్రయించినట్లు అధికారికంగా వెల్లడైంది. ప్రభుత్వ భూములు కబ్జా చేస్తూ యదేచ్ఛగా కోట్లు సంపాదిస్తున్న సంబంధిత అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వెంటనే జిల్లా అధికారులు స్పందించి మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను సర్వే నిర్వహించి నిజమైన లబ్దిదారులకు న్యాయం చేకూర్చాలని అనర్హులపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందిస్తారా లేదా వేచి చూద్దాం.

## జైలర్ శ్రీనివాస్‌ను సన్మానించిన సహాయ ఫౌండేషన్ సభ్యులు



**మహబూబ్‌నగర్, ఆగస్టు 16 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా జైలు జైలర్ శ్రీనివాస్‌ను సహాయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు టంకరి శివప్రసాద్ యాదవ్, సభ్యులు జవది కేశవనంద్‌లు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

## 30వ వార్డులో ప్రమాదవశాత్తు నెమలి మృతి..



**వనపర్తి టౌన్, ఆగస్టు 16 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణ పరిధిలోని 30వ వార్డు పరిధిలో మంగళవారం నెమలి మృతి చెందింది. కాలనీకి సమీపంలో ఉన్న అటవీ ప్రాంతం నుండి మంగళవారం సాయంత్రం ఇండ్ల మధ్యలోకి రావడంతో జనాలు నెమలిని చూడడానికి వెళ్లగా ఎగిరిపోతూ ఎత్తైన ఇంటికి ఢీ కొని మృతి చెందింది. ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ సురేందర్ గౌడ్ స్పందించి నెమలిని ఆసుపత్రికి తీసుకెళ్లే ప్రయత్నించగా అప్పటికే మృతి చెందింది. విషయాన్ని పట్టణ ఎస్ఐ యుగంధర్ రెడ్డి కి సమాచారం ఇవ్వగా పోలీసులు నెమలిని స్వాధీనం చేసుకున్నారు.

## ఘనంగా జాతీయ గీతాలాపన



**రాజాపూర్, ఆగస్టు 16 ప్రభాతవార్త :** రాజాపూర్ ముఖ్య కూడలిలో మంగళవారం సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, పలుశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ గీతాలాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతీయ రహదారిపై వెళ్లే వాహనాలు సైతం గీతాలాపన సమయంలో వాహనాలు ఆపి జాతీయ గీతాలాపన చేశారు. కార్యక్రమంలో పలు పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సామూహిక జాతీయ గీతాలాపన

**తెల్కపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో స్థానిక పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సామూహిక జాతీయ గీతాలాపన ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ హనుమంతరావు, స్థానిక సర్పంచ్ సురేఖ బాలగౌడ్, ఎంపిటిసి రమేష్, ప్రముఖులు, అన్ని పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి భాస్కర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రేషన్ పంపిణీలో జిల్లాకు 2వ స్థానం

**నాగర్‌కర్నూల్, ఆగస్టు 16 ప్రభాతవార్త :** రేషన్ పంపిణీలో రాష్ట్రంలో నాగర్‌కర్నూల్ జిల్లా 2వ స్థానంలో నిలిచిందని అదనపు కలెక్టర్ మోతిలాల్ తెలిపారు. రేషన్ బియ్యాన్ని సద్వినియోగం చేసుకుని వందశాతం రేషన్ పంపిణీ జిల్లాగా గుర్తింపు తేవాలని ఆయన కోరారు.

## జూరాలకు పెరుగుతున్న భారీ వరద

**ధరూర్, ఆగస్టు 16 ప్రభాతవార్త :** ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు వరద నీరు భారీగా వచ్చి చేరుతున్నది. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో కురుస్తున్న భారీ వర్షాలతో మంగళవారం సాయంత్రం ప్రాజెక్టుకు 2.52.000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రావడంతో 44 క్రస్ట్ గేట్లను ఎత్తి 2.30.336 క్యూసెక్కుల వరదను దిగువకు విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మరో 27380 క్యూసెక్కుల నీటిని విద్యుత్ ఉత్పత్తి నిమిత్తం వినియోగిస్తున్నారు.